ఆరోగ్య ఫార్మశి.
సందికొట్కూరు, కర్నూలు (ఎ.పి.)
పొగాకు కాటుకు సంజీవి యిన్నది. విష మెక్కి (ప్రమాద స్థితిలోనున్న మనుష్యుడు 2 నిముషములోనే లేచి కూర్చుండును. సీసా రు. 3/-లు. (2) స్త్రీల నమస్త తెల్లవెరుగులు వారమునకే 90 శాతం బాగు చేసెడి మందు గలదు. సీసా రు. 3/- వెల తక్కువయినా గుణము చెప్పినట్లే యుండును. పోస్టేజి రు. 1/- అదనము.

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 171

బుధవారం 23-9-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 8 పైసలు

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* సిద్ధమకరధ్వజ *
శరీరములోని అశక్తతను అణగద్రొక్కి మెదడుకు అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా - 1.

కాశ్మీర్ మాజీ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ అరెస్టు

ఉద్దాంపూర్ జైలులో నిర్బంధం: దేశరక్షణ నిబంధనల క్రింద చర్య

నల్గురు శాసనసభ్యులు, ఇద్దరు ఇతర అనుచరులుకూడా అరెస్టు: శాసనసభ వాయిదా

శ్రీనగర్, సెప్టెంబర్ 22:

కాశ్మీర్ మాజీప్రధాని బక్షీగులాం మహమ్మద్‌ను, రాష్ట్ర శాసనసభలో సభ్యులైన మరో నల్గురిని నేటి తెల్లవారుజామున భారత రక్షణ నిబంధనలక్రింద నిర్బంధం లోకి తీసుకున్నారు.

ఇట్లా అరెస్టు చేయబడిన నల్గురు శాసనసభ్యులు వీరు:
(1) శ్రీ గులాం నబీ సోగామి (2) శ్రీ రహ్మాన్ ఘాజి
(3) పీర్ యూసూఫ్ షా (4) గులాం అహ్మద్ సోఫి.

వీరినేగాక గులాం మహమ్మద్ గిల్‌కర్, గులాంఖాదిర్ నాటా అనే ఇంకో ఇద్దరినికూడా నిర్బంధం లోకి తీసుకున్నారు.

నిన్న ఉదయం జమ్ము కాశ్మీర్ జాతీయ మహాసభ శాసనసభాపక్షం సమావేశమై బక్షీ ముఠాకు అధికారపక్షానికి (మంత్రివర్గం ముఠాకు) మధ్య పెరిగిపోతున్న అంతరాన్ని గూర్చి చర్చలు జరిపినట్లు తెలియవస్తున్నది. ఈ సమావేశానికి బక్షీగాని, ఆయన అనుయాయులుగానిహాజరుకాలేదు. వారుబక్షీ ఇంట్లో వేరే సమావేశమైనారని, బక్షీ ఆ సమావేశంలో ప్రసంగించారని తెలియవస్తున్నది.

బక్షీగులాం మొహమ్మద్‌ను, ఇంకా ఇతరులను నిర్బంధంలోకి తీసుకున్న అనంతరం, పదర్-ఇండియానన్ డా. కరణ్‌సింగ్ రాష్ట్ర శాసనసభను నిరవధికంగా వాయిదావేశారు.

బక్షీగులాం మొహమ్మద్‌ను ఉద్దాంపూర్ జైలుకు తీసుకుపోయారు.

కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ ఈ నిర్బంధాల సంగతినిగూర్చి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, బక్షీ నిర్బంధం తాత్కాలికం మాత్రమే కావచ్చునని, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యను పునస్కరించుకొని ఈ పనిచేయవలసి వచ్చిందని, తర్వాత బక్షీని విడుదల చేయవచ్చునని అన్నారు.

బక్షీపై వున్న అవినీతి మొదలైన కేసులను ఒక ట్రిబ్యునల్ విచారించవచ్చునని చెప్పారు.

జైలులో బక్షీ గులాం మహమ్మద్‌ను అయన హోదాకు తగినట్లు చూస్తారన్నారు.

బక్షీ చర్యలవల్ల రాష్ట్రంలో శాంతిభద్రతలకుభంగంవాటిల్లేలక్షణంద్వేషకంఅయినందువల్ల, ఆయన్ను నిర్బంధంలోకి తీసుకోవలసి వచ్చిందని శ్రీ సాదిక్ చెప్పారు.

పార్లమెంటులో ప్రకటన

న్యూఢిల్లీలో పార్లమెంటులో గూడా బక్షీ గులాంమహమ్మద్ ప్రభృతుల అరెస్టును గూర్చిన ప్రకటన జరిగింది. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయం పూర్తికాగానే శ్రీ ఏ. బి. వాజపేయి ఈ అరెస్టుల విషయం ప్రధానమంత్రి దృష్టికి తెచ్చారు. ఈ అరెస్టులు ఏ సందర్భంలో జరిగాయో చెప్పవలసిందని, వీటిని కేంద్రప్రభుత్వమే జరిపించిందా అని ప్రశ్నించారు.

అందుకు సమాధానం ఇస్తూ, ఈ అరెస్టులలో కేంద్రానికి ఏమీ సంబంధంలేదని, కేంద్రం సలహాగూడా ఇవ్వలేదని ప్రధాన మంత్రి వివరంచేశారు.

ఈ అరెస్టుల సంగతిని వారు మాకు తెలియజేయనుగూడా తెలియజేయలేదన్నారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు: కాశ్మీర్ ప్రభుత్వం రాత్రి ప్రొద్దుపోయి ఈ నిర్ణయం చేసుకున్నట్లుపుంది. రాత్రి ఒంటిగంట, రెండుగంటలదాకా నాకు ఈ సంగతి తెలియదు. విషయం తెలియజేయ వ్యక్తి వరికి వుండి వుండదు. ఇవ్వాళ్ల ఉదయం 9 గంటలకు నాకు ఈ వర్తమానం అందింది. జమ్ము కాశ్మీర్ ప్రధాని ఒకప్రకటనచేశారు.''

శ్రీ శాస్త్రి ఈ సందర్భంలో శ్రీ సాదిక్ ప్రకటనను చదివారు. ఆ ప్రకటనలో ఈ అరెస్టులు జమ్ము కాశ్మీర్ రాష్ట్రం అంతరంగికి భద్రతకు సంబంధించి జరిగాయని, బక్షీ గులాం మహమ్మద్, ఆయన అనుచరులు, రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లగలవిధంగా ప్రవర్తిస్తూ వస్తున్నారని, అందువల్ల ఈ అరెస్టులు జరిపించవలసి వచ్చించని వున్న విషయాన్ని శ్రీ శాస్త్రి సభవారికి చదివి విన్పించారు.



మద్దికెరలో పాఠశాలలు అస్సి మూసివేత

మృతుల సంఖ్య 35 కు పెరుగుదల

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 22: మద్దికెరలో మరణించిన బడి పిల్లలసంఖ్య ఇప్పటికి ప్రభుత్వానికి అందిన వార్తలనుబట్టి 35 అని తెలుస్తోంది.

పిల్లలను కోల్పోయినవారి కుటుంబాలకు హృదయపూర్వక పొను ఖూతిని అందజేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మధుర నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. ఎన్. అనంతరామన్‌కు ఒక సందేశాన్ని పంపించారు.

శుక్రవారంనాడు ఒకేచోట తయారైన మాధ్యాహ్నికభోజనమును ఏడు స్థానికపాఠశాలలకు చెందిన దాదాపు 300 మంది తిన్నట్లుతెలుస్తోంది. ఉప్మా తిన్నారు. స్థాలు త్రాగారు. వీరిలో 125 మందికి డోకులు, విరేచనములు ప్రారంభమైనాయి. రుగ్మతప్రారంభమైనకేసులు మద్దికెర డిస్పెంసరీకి వస్తూవేవున్నాయి.

ఈ దుస్సంఘటనకు కారణము తేలేవరకు మాధ్యాహ్నికభోజనమును నిలిపివేయవలసిందిగా జిల్లాపరిషత్ అధికారులు తంతిద్వారా అన్ని కేంద్రాలకు వుత్తర్వులుపంపారు. పత్తికొండ అభివృద్ధిబ్లాక్‌లో మద్దికెరజనాభా 16000 వరకు వుంటుంది.

మద్దికెర పట్టణంలోని మరల తెలియజేసేవరకు పాఠశాలలను మూసివేయవలసిందిగా వుత్తర్వుచేశారు.

ఇవాళ ఉదయం మద్దికెర డిస్పెంసరీవద్ద దృశ్యము హృదయవిదారకముగావుంది. వ్యాధి తగిలిన బిడ్డలను చికిత్సనిమిత్తము తల్లిదండ్రులు డిస్పెంసరీకి తీసుకొనివస్తున్నారు. వారి ఆందోళన చూడనలవిగాకుండా వుంది. డిస్పెంసరీకి చెందిన డాక్టరుగాక గొవేగొండ్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రమునుండి ఒకరు, ఊళ్లోని ఇద్దరుప్రయివేటుడాక్టర్లు అహర్నిశలు పనిచేస్తున్నారు. దాదాపు వందమందికి పైగా పిల్లలు చికిత్స పొందుతున్నారు. ఇప్పుడు పరిస్థితి కొంచెము మెరుగు. నిన్న అర్ధరాత్రినుండి చావులు ఏమీలేవు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి ఇవాళ ఉదయం మద్దికెరకు వచ్చి ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నవారిని చూచారు. అవసరమైన మందులను గుంతకల్లు లేదా అదోనిలో కొనవలసిందిగా వుత్తర్వులు ఇచ్చారు.

మంత్రి ప్రయాణం

హైదరాబాద్, సెప్టెంబరు 22: మద్దికెరలో బాలుర విషాద మరణాలు జరిగినసంఘటననుగూర్చి తెలుసుకొనడానికి శేషుర్రాత్రి ఇక్కడనుంచి బయలుదేరి కర్నూలు వెళుతున్నానని ఆరోగ్యశాఖమంత్రి శ్రీ వై. భవానీప్రసాద్ తెలియజేశారు.

కలుషితమైన ఆహారము తిన్నందువల్ల ప్రాథమిక పాఠశాలల పిల్లలు పాతికమంది మరణించారని కలరావ్యాధిపస్తే ఎల్లా మరణిస్తారో అదేవిధముగా ఈ పిల్లలు మృతిచెందినారని 'కేర్' సంస్థద్వారా వచ్చిన ఆహారపదార్థాలు తిన్నచోట్ల ఇతరత్రా ఇట్టి సంఘటన జరుగలేదని ఈ మరణాలు కలరావల్ల వచ్చినవా, లేక ఆహారంలో లోపమున్నదా విచారణలో వున్నదనీ ఆరోగ్యమంత్రి చెప్పారు. ప్రభుత్వము ఈ విషయం దర్యాప్తు చేసున్నదన్నారు.

'కేర్' సంస్థ ప్రతినిధి ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లోని 'కేర్' సంస్థ నిర్వాహకుడు శ్రీ డిల్ హారిసన్ ఒక ప్రకటనలో ఇలా చెప్పారు.

''మద్దికెరలో 'కేర్' ఆహారం తిన్నందువలన కొంతమంది బడిపిల్లలు చనిపోయినట్లు ప్రచురించబడింది. కాని ఇది అసాధ్యమైన విషయం.

'కేర్' సరఫరాచేసిన ఆహారంతిన్న ఫలితముగా ఇంతవరకు ఒక్క భారతీయ బాలుడు కూడా చనిపోలేదు. అమెరికా అంతటా పాఠశాలల్లో లక్షలాది పిల్లలకు ఇస్తున్న ఆహారమే ఇక్కడికికూడా సరఫరా చేయబడుతున్నది.

ఇల్లాంటి ఆరోపణలు రావడము, అవి అబద్ధాలుగా తేలడము జరిగింది. ఈ పిల్లల మృతికి అసలు కారణమువేమిటో త్వరలోనే తేలగలదు.''

ఆహారమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి జిల్లా కలెక్టరు ద్వారా బిడ్డలను కోల్పోయినవారి కుటుంబాలకు సానుభూతిని అందజేశారు.

4-14 సంవత్సరాల మధ్య వయస్సుగల దాదాపు 160 మంది ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు కలుషిత ఆహారం తిని రుగ్మతపాలైనట్లు నేటి సాయంత్రం ఇక్కడమంత్రికి అందినవార్త ద్వారా తెలుస్తోంది.

కర్నూలు కలెక్టరు ఈ దుస్సంఘటనపై సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా వైద్యాధికారి ఆహారం నమూనాలను సేకరించి పరిశీలన నిమిత్తము కెమికల్ ఎగ్జామినర్‌కు పంపారు.

మొక్కజొన్న, వెన్న, నూనె పత్తికొండలోని పాఠశాలల ఇన్‌స్పెక్టరు ద్వారా జిల్లా పరిషత్ సరఫరాచేసిన పాలపిండితో తయారైన ఆహారమును జబ్బుకు లోనైన పిల్లలు తీసుకున్నట్లు రాత్రి ఇక్కడికి అందిన పోలీసు నివేదిక ద్వారా తెలుస్తోంది.

కలకత్తాలో వామపక్ష నాయకుల అరెస్టు

కలకత్తా, సెప్టెంబరు 22: సెప్టెంబరు 25 న జనరల్ సమ్మెను ప్రారంభం చేయడానికి సంకల్పించిన ఆయా వామపక్షాల నాయకులను చాలామందిని పోలీసులు నేటి తెల్ల వారు ఝామున అరెస్ట్ చేశారు.

ప్రభుత్వధనం అపహరణ కేసులో భార్యాభర్తలకుశిక్ష

హైదరాబాద్, సెప్టెంబరు 22: చీఫ్ సిటీమాజిస్ట్రేటు, అదనపు సెషన్సుజడ్జి శ్రీ జి. గురుమూర్తిరావు నిన్న ఐ. పి. సి. 409 క్రింద హైదరాబాద్ జిల్లా లాండ్ అక్విజిషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం అకౌంటెంటు సుబ్రహ్మణ్యం నాయుడుకు అయిదుఏళ్ళు కఠినశిక్ష, రు. 1000 లు జుల్మానా, జుల్మానాచెల్లించకపోతే మరోసంవత్సరం కఠినశిక్ష విధించారు.

ఐ. పి. సి. 411 (దొంగసొత్తు స్వీకరించిన నేరం) క్రింద సుబ్రహ్మణ్యం నాయుడు భార్యకు మూడు సంవత్సరాలు కఠినశిక్ష వెయ్యి రూపాయలు జుల్మానా లేదా ప్రత్యామ్నాయంగా 9 నెలలు కఠినశిక్ష కూడా విధించారు.

సుబ్రహ్మణ్యం నాయుడు మోసముగా పని కార్యాలయంనుండి రు 35 వేలకు చెక్కు సంపాదించి, దానిని నగదుగా మార్చుకొని వారీ అయినట్టు ప్రాసిక్యూషన్ కథనము ద్వారా తెలుస్తోంది.

ఫిర్యాదు అందినమీదట డి. వై. ఎస్. పి. శ్రీ మహాంకాళి సుబ్రహ్మణ్యం పర్యవేక్షణ క్రింద ఇన్‌స్పెక్టర్ శ్రీ మొహియుద్దీన్ దర్యాప్తు సాగించి 1964 ఫిబ్రవరిలో శ్రీ నాయుడును, వారి భార్యను అరెస్టుచేశారు. నాయుడుభార్య వద్ద రు 25 వేలు స్వాధీనం చేసుకున్నారు.

అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ హనుమంతరావు నాయుడు ప్రాసిక్యూషన్‌ను నిర్వహించారు. నేరస్థుని తరఫున శ్రీ షరీఫ్ మహమ్మద్ వాదించారు.

ఉక్కు కర్మాగారాలు

విదేశీప్రవీణుల సలహాకై నిరీక్షణ: శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:

ఉక్కు ఉత్పత్తిలో ప్రభుత్వం లక్ష్యం చతుర్థపంచవర్ష ప్రణాళికాంతానికి స్వయంసమృద్ధం కావడమని భారత ప్రభుత్వంలో ఉక్కు, గనులశాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పార్లమెంటుకు చెందిన సంప్రతింపులసంఘ సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

బొకారోలో ఉక్కు కర్మాగారం విషయంలో జాగు జరిగినందున ప్రస్తుత ప్రణాళికలో ఉక్కుఉత్పత్తి తగ్గవచ్చునని ఆయనపేర్కొన్నారుకూడా.

బిలాయ్ ఉక్కుకర్మాగార నిర్మాణంగురించి ఆయన ప్రస్తావించి అందుకు అవసరమైన విదేశీమారక ద్రవ్యానికి అర్థికసమితి చూచుకోవడమే ప్రధాన సమస్యగా వుండిపోయిందని చెప్పారు.

సేలం, గోవా-పోర్టెట్-బైలాడిలా-విశాఖపట్నంలో-మూడింటిలోను, ఉక్కుకర్మాగారాలు నెలకొల్పడం ఎంతవరకు సాధ్యమన్న విషయంగురించి వచ్చేనెలలో భారతదేశమున్న బ్రిటిష్ అమెరికన్ కన్సార్టియమ్ వారితో చర్చజరుగగలదన్నారు.

ఏ ప్రాజెక్టుపట్లా ఔదాసీన్యం వుండదని విశదంచేసినట్లు తెలుస్తున్నది.

దుర్గాపుర్-ఇనుము కొరతకు భాధ్యతవ్యక్తి స్వామికరంగంపై కలదన్నారు. లైసెన్సులు పొందివున్నవారు కొత్త ప్రాజెక్టులను ప్రారంభించనూలేదని, ఉన్నా యూనిట్‌లను విస్తరింపజెయ్యనులేదన్నారు. మొత్తం పరిస్థితిని సింహావలోకం చెయ్యడం నిమిత్తం లైసెన్సు దారుల సమావేశం ఏర్పాటుచేశామనిచెప్పారు.

బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణంలో దస్తూర్ కంపెనీ సలహాదారుల పాత్రనిర్ణయించడం విషయమై సోవియెట్ ప్రభుత్వంతో భారతప్రభుత్వం సంప్రదిస్తున్నదన్నారు. సోవియెట్ సాంకేతికులు ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించడ వచ్చేవారంలో ఢిల్లీ రానున్నారని, వారితో తుది చర్చలుజరిపినమీదట పరిస్థితులు మరింత స్పష్టమౌతవని చెప్పారు.

కర్మాగారం సాంకేతిక నిపుణాంపై సంపూర్ణాధ్యర్యాన్ని సోవియెట్ అధికారులు ఎన్నడూ కోరివుండలేదని, మొత్తం పాసుగని తాము సమకూర్చగలమని కూడా వారు సూచించి వుండలేదని అన్నారు. కర్మాగార నిర్మాణానికి ఎంత ఎక్కువమంది భారత టెక్నీషియన్‌లువస్తే వారంత ఎక్కువగా హర్షించగలదన్నారు.

కాశ్మీరు శాసనసభ సభాపతిపై అవిశ్వాసం

సభ్యుని నోటీసు; నెహ్రూకు ఉభయసభల శ్రద్ధాంజలి

శ్రీనగర్, సెప్టెంబర్ 21: జమ్మూ-కాశ్మీరు శాసనసభ సభ్యుడు శ్రీ గులాం నబీ వాని (ఇం) సభాపతి శ్రీ మీర్ రాజ్‌పూరియూపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించటానికి నోటీసు యిచ్చారు.

ఈ విషయంలో వ్యవహారపద్ధతికి సంబంధించిన చర్యలు తీసుకోనబడుతున్నాయని సభాపతితెల్పారు.

నేడు జమ్మూ — కాశ్మీరు ఉభయసభలలో కీ.శే. జవహర్‌లాల్ నెహ్రూ స్మృతికి శ్రద్ధాంజలిఘటించారు.

శ్రీ నెహ్రూ అంతర్జాతీయశాంతికి, భారత దేశాభివృద్ధికి చేసిన సేవకు చరిత్రలో సాటిలేదని శాసనసభలో సభాపతి శ్రీ రాజ్‌పూరియూ ఉగ్గడించారు.

బిరేన్ మిత్రా

ఒరిస్సా ముఖ్యమంత్రి పదవిలోనే వుంటారని ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెం 22: ఒరిస్సా ముఖ్య మంత్రి శ్రీ బీరేన్ మిత్రా ఇకమీదట కూడా ఆ పదవిలోనేఉంటారని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఈవేళ రాజ్యసభలో తెల్పారు.

శ్రీ మిత్రామీద, కొందరు ఇతరుల మీద వచ్చిన ఆరోపణలనుగూర్చి ప్రస్తావించి,''శ్రీ మిత్రాపై న్యూఢిలంగా కేసు కలదన్న విషయానికి ప్రభుత్వం ఇంకా రాలేద''ని శాస్త్రి చెప్పారు.

అయితే ఈ ఆరోపణలకు సంబంధించిన రికార్డులను పరిశీలించడానికి సంబంధిత ప్రత్యేక పోలీసుశాఖ అధికారులు తమ దర్యాప్తును కొనసాగిస్తారని ఆయన హామీ ఇచ్చారు. ''న్యూఢిలంగా కేసు ఉన్నట్లు తేలితేనే, ఆతరువాత తీసుకొనదగు చర్యనుగూర్చి ఆలోచించే వీలు ఉంటుంది'' అని కూడా ఆయన వివరించేశారు.

కలకత్తా, సెప్టెంబర్ 22: ఈ నెల 25 న రాష్ట్రవ్యాప్త సమ్మె ప్రారంభం కానున్న సందర్భంలో నగరంలోను, జిల్లాలోను కనీసం నేటి మధ్యాహ్నంవరకు సుమారు 70 మంది వివిధ ప్రతిపక్షనాయకులు దేశరక్షణ నిబంధనలక్రింది అరెస్టయారు. వీరిలో శాసనసభ్యులు శ్రీ మనోరంజన్ రాయ్, శ్రీ అమర్‌బోస్‌కూడా వున్నారు. విప్లవ సోషలిస్టపక్ష నాయకుడు, శ్రీ జతిన్‌చక్రవర్తి ఇల్లు సోదా చేయబడింది.

హిమాలయ ప్రాంతాలలో చాలాబాగా పని చేస్తాయి. ప్రతిఖర్చు బేరానికి బంగారంరూపంలోనే చైనా చెల్లిస్తుంది. తమ ఆహార పదార్థాలను కొన్నిటిని ఫ్రాన్సులో అమ్మకం చేయాలని చైనా ప్రయత్నిస్తున్నది.

చైనా-ఫ్రాన్సు వాణిజ్యం

ఢిల్లీ ఆందోళన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: చైనా-ఫ్రాన్సులమధ్య వాణిజ్య సంబంధాలు వృద్ధిపొందడంవల్ల ఇక్కడ కార్యశీలగల వర్గాలలో ఆందోళన ఎక్కువవుతున్నది. పెకింగ్ నుంచి అందిన తాజా సమాచారంబట్టి ఒక్కపెంచి నౌకా నిర్మాణ ప్రతినిధివర్గం చైనా అధికారులతో 15వేలు లేక 16వేల టన్నుల సరుకుల నౌకలనిర్మాణం గురించి సంప్రతింపులు సాగిస్తున్నదట. వీటిని కోద్దిమార్పులతో సైన్యాల రవాణాకుకూడా వాడుకోవచ్చు.

ఈ నౌకలను చైనా ఆఫ్రికా ఆస్ట్రేలియా దేశాలలో నాణ్యం పెంపొందించుకోవడానికి వినియోగిస్తుందని అభిజ్ఞవర్గాల వారి భయం. ఇదిగాక ఇటీవల దక్షిణవైనాలో ఒక చమురు శుద్ధి కర్మాగారం నిర్మాణం గురించికూడా చైనాలో ఫ్రాన్సు చర్చలు జరిపింది. దీనివల్ల రష్యా, తూర్పు ఐరోపా నుంచి దిగుమతులు తగ్గిపోతాయి. చైనావాణిజ్యం ఈ సంగతి బయటపెట్టలేదు.

పైగా ఫ్రాన్సు రవాణా విమానాలను చైనాకు అమ్మజూపింది. చాలాఎత్తున ఎగిరే పొలి కాప్టర్లనుకూడా ఫ్రాన్సునుంచి కొనాలని చైనా సంకల్పించింది. ఆ విమానాలు



పనామా
ఇవి చివరి పీల్చువరకూ మంచివి
ప్రత్యేకతతో చేయువారు:
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
Greens' Advtg.

కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, పవిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు సబ్ఏజెంట్లు కావలెను.

ఊరు	జిల్లా
రాయదుర్గం	అనంతపురం
కోస్గి	కర్నూలు
బద్వేలు	కడప

మేనేజరు.
ఆంధ్రపత్రిక.

రిజిస్టర్డు చిత్తకూటు కొండమూలిక

21-10-64 పూర్ణిమవాడు పాలపాయసం (స్క్రిప్టంలో) తినికుం పేటబ్బసం, రొమ్ముసడికం, దగ్గు, పూపిరాడకపోవటం మొదలైన నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Nagababa Ayurvedashram, P.O. Chitrakot U.P.

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు

పెండరు నోటీసు K-2

ఈ క్రింద వివరింపబడినట్లు హైదరాబాదులోని సంజీవరెడ్డి నగర్ (యూసఫ్‌గూడ) మరియు హైదాబాదులో గృహములు నిర్మించుటకుగాను ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు యొక్క ఒకటవతరగతి రిజిస్టర్డు కంట్రాక్టర్లనుంచి సీలుచేసిన పెండరులు హౌసింగ్ ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు వారిచే 28-10-1964 తేది మధ్యాహ్నం 3 గంటల వరకు అందుకొనబడి అదేరోజు మ॥ 3-30 గంటలకు తెరువబడును.

సంజీవరెడ్డి నగర్ :

(1) గ్రూపు నెం I: ఇండ్ల రకములు: M1-2 నెం, M2-7 నెం, M6-1 నెం, మరియు L2-6 నెంబర్లు.
కాంట్రాక్టు విలువ: రు. 2,84,100
ధరావతు సొమ్ము రు. 7,100

(2) గ్రూపు నెం II: ఇండ్ల రకములు: L2-4 నెం, L3-8 నెం, LC-43 నెంబర్లు.
కాంట్రాక్టు విలువ: రు. 1,71,600
ధరావతు సొమ్ము: రు. 4,300

(3) గ్రూపు నెం III: ఇండ్ల రకములు: M8-21 నెంబర్లు.
కాంట్రాక్టు విలువ: రు. 3,06,600
ధరావతు సొమ్ము: రు. 7,670

(4) గ్రూపు నెం IV: ఇండ్ల రకములు: L2-19 నెం, L3-3 నెం, LC-38 నెంబర్లు.
కాంట్రాక్టు విలువ: రు. 2,90,100
ధరావతు సొమ్ము: రు. 7,255

(5) గ్రూపు నెం V: ఇండ్ల రకములు: M1-2 నెం, M2-2నెం, L2-14 నెం, మరియు L3-9 నెంబర్లు
కాంట్రాక్టు విలువ: రు. 2,84,900
ధరావతు సొమ్ము: రు. 7,130

(6) గ్రూపు నెం VI: ఇండ్ల రకములు: LC-62 నెంబర్లు.
కాంట్రాక్టు విలువ: రు. 1,24,000
ధరావతు సొమ్ము: రు. 3,100

హైదాబాదు :

ఇండ్ల రకములు: L2-25 నెంబర్లు
కాంట్రాక్టు విలువ రు. 2,60,000
ధరావతు సొమ్ము రు. 6,500

పై జెప్పబడిన ఒక్కొక్కదానికి పూర్తి చేయబడవలసిన కాలము మార్కౌట్ చేయబడిన తేదినుండి 8 నెలలు. కాంట్రాక్టు K2 ఫారములో యుండగలదు.

1. పెండరు డాకుమెంట్లు 22-10-64 నుండి 24-10-64 వరకు హౌసింగ్ ఇంజనీరువారి ఆఫీసులో, ఆఫీసు పనిచేయు కాలమునందు రూ. 15-81 చెల్లించి పొందవచ్చును.

2. పై జెప్పబడిన కాలములో హౌసింగ్ ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు వారి ఆఫీసు నందు, పనిచేయు కాలములో ప్లానులు, డిజైనులు, స్పెసిఫికేషనులు మరియు షెడ్యూల్సు వగైరా పరిశీలించవచ్చును.

3. పెండరు డాకుమెంట్లకై దరఖాస్తులను 21-10-64 తేదికి తర్వాత తీసుకొనబడును.

4. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుపర్చిన కాంట్రాక్టుదారులే పెండరు చేయుటకు అర్హులు.

5. ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు వారు ఏ పెండరునాగి లేక అన్ని పెండర్లను కాని ఎట్టి కారణములు చూపకయే నిరాకరించుటకు సర్వ అధికారములు కలిగియున్నది.

హౌసింగ్ ఇంజనీరు,
ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు,
హైదరాబాదు.

అనంతపురం సహకార మార్కెటింగ్ సంఘం

అనంతపురం, సెప్టెంబర్ 19: అనంతపురంజిల్లా సహకార మార్కెటింగ్ సంఘం అధ్యక్షులు శ్రీ బి. వెంకటరెడ్డిగారు కాలధర్మంచెందినందున, అధ్యక్షపదవికి ఆయన స్థానే ప్రస్తుత ఉపాధ్యక్షులు శ్రీ పప్పూరు రామాచార్యులుగారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్ల నమోదేశానికి శ్రీ కె. వి. నేమారెడ్డిగారు అధ్యక్షత వహించారు.
(స్వ. వి.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు, డైరెక్టరేటు ఆఫ్ ఆర్కియాలజీలో ఈ క్రింది తాత్కాలిక వుద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

I. ఒకడిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజీ (ఎపిగ్రఫీ). జీతం: రూ. 500-30-650-40-850 మరియు రు. 100/- ప్రత్యేక జీతము.

అర్హతలు: ఎపిగ్రఫీ, ఇండాలజీ, ఏన్షియంట్ హిస్టరీలో ఎం. ఏ. 1 వ లేక 2 వ తరగతి మరియు భారత సాంప్రదాయ భాషలు అనగా పాలి, సంస్కృతము, తెలుగు, కన్నడం, అరబిక్ మరియు పర్షియన్ భాషల వ్రాతలలో పరిపూర్ణజ్ఞానముతో ఎపిగ్రఫియందు అనుభవము కలిగియుండవలెను. మరియు ఎక్కువ ప్రచురణలు చేసిన నిదర్శనము.

వయసు: 1-7-1964 నాటికి 45 సంవత్సరమునకు మించరాదు.

II. 2 అసిస్టెంటు డైరెక్టర్స్ ఆఫ్ ఆర్కియాలజి (ఎపిగ్రఫీ) ఒక ఉద్యోగము ముల్కి అభ్యర్థికి కేటాయించబడినది. జీతము: రూ. 375-25-500-30-800 మరియు ప్రత్యేక జీతము 50 రూ.

అర్హతలు: ఎపిగ్రఫీ, ఇండాలజి, ఏన్షియంట్ హిస్టరీలో ఎం. ఏ డిగ్రీ 1 వ లేక 2 వ తరగతితో మరియు భారత సాంప్రదాయ భాషలైన పాలి, ప్రాకృత, సంస్కృత, అరబిక్, తెలుగు మరియు కన్నడ వ్రాతప్రతులు పరిపూర్ణ జ్ఞానమును కలిగియుండవలెను. పర్షియన్ మరియు అరబిక్ వ్రాతప్రతులతో ఏప్రభుత్వ శాఖలోనైనను కనీసం 3 సంవత్సరముల అనుభవము లేక స్కూల్ ఆఫ్ ఆర్కియాలజి, భారత ప్రభుత్వమునుండి డిప్లమో కలిగియుండవలెను.

వయసు: 1-7-1964 నాటికి 45 సంవత్సరములకు మించరాదు.

III. 6 ఎపిగ్రాఫి అసిస్టెంట్లు: (2 ఉద్యోగములు ముల్కి అభ్యర్థులకు కేటాయించబడినవి) జీతం: రు. 180-10-300-15-375.

అర్హతలు: ఏన్షియంట్ ఇండియన్ హిస్టరీ లేక ఇండాలజి లేక సంస్కృతము లేక ఏ యితర భారత సాంప్రదాయ భాషలోనైనను ఈ రాష్ట్రములోని ఒక యూనివర్శిటీనుండి గాని లేక మరియు గుర్తింపబడిన యూనివర్శిటీనుండి గాని ఎం. ఏ. లేక బి. ఏ. (ఆనర్సు) డిగ్రీ లేక

(ii) వివిధ వ్రాతలలో గల శాసనములను విడదీసి చదువుటలోను మరియు అనువదించుటలోను అనుభవము.

వయస్సు: 1-7-1964 నాటికి 45 సంవత్సరములకు మించరాదు.

IV. ఫోటోగ్రాఫర్: జీతం: రు. 150-7½-210-10-250.

అర్హతలు: (i) కనీసము III ఫారము లేక 8 వ తరగతి పాసయియుండవలెను. లేక సమాన అర్హత,

(ii) పేరుపొందిన ఫోటో స్టూడియోలో కనీసము 5 సంవత్సరములు పనిచేసియుండు లెను

వయస్సు: 1-7-1964 నాటికి 30 సంవత్సరములకు మించరాదు.

ప్రొబేషన్: పై ఉద్యోగములకు నియమించబడిన వ్యక్తులందరు ఉద్యోగనియామక తేది నుండి వరుసగ మూడు సంవత్సరముల కాలములో రెండు సంవత్సరములు ప్రొబేషనులో వుంచబడుదురు.

దరఖాస్తులు, మరియు గజిటెడ్ ఆఫీసరుచే అటెస్టు చేయబడిన టెస్టిమోనియల్ కాపీలతోపాటు క్రింది సంతకపు దారు వారికి 28-9-64 తేదినగాని అంతకుముందుగాని చేరవలయును. ప్రభుత్వ వుద్యోగులుదరఖాస్తులను సకాలములో చేరునట్లు తమ అధికారుల ద్వారా పంపవలయును లేదా ఇంటర్వ్యూ సమయమున తమ అధికారులనుంచి నిరాక్షేపణ పత్రమును దాఖలు చేయవలయును. నిర్ణీత అర్హతలు గల అభ్యర్థులు 30-9-1964 తేదినాడు ఉదయం 11 గంటలకు ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజి, గన్‌ఫౌండ్రి (నిజాం కాలేజి సమీపము)నకు తమ స్వంత ఖర్చుతో ఇంటర్వ్యూకు హాజరు కావలయును. వారికి వేరు యింటిమేషను ఏమి యివ్వబడదు.

సం/ మహమ్మద్ అబుల్ షహీద్ ఖాన్,
డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజి, ఆంధ్రప్రదేశ్,
హైదరాబాదు.

శ్రీ వెంకటరమణ ట్రావిల్ సర్వీసు

సంపూర్ణ దక్షిణ దేశ యాత్ర

కార్తీక ద్వీపమునకు తిరువనంతపురమై దర్శనము

11.11.64 తేదీ శుభ ముహూర్తమున బయలుదేరును

40 రోజులు : : 64 క్షేత్రములు

శ్రీశైలం, హంపి, గోకర్ణం, మైసూరు, బెంగుళూరు, మధురై, లెన్ కాశీ, రామేశ్వరం, కుంభకోణం మొదలయిన క్షేత్రములు.

2 పూటలు భోజనముతో సహా III క్లాసు టికెట్టు 1 కి ... రు. 225/-
రాలదలచినవారు సీటు 1 కి అడ్వాన్సు ... ... రు. 25/-
చెల్లించి త్వరగా సీట్లు బుకయవరుచుకొనవలెను.

వివరములకు:

హెడ్ ఆఫీసు: కె. రామమూర్తి,
45/2, కోనేటి గడ్డ వీధి, చిరుత్తానూరు పోస్టు, (వయా) తిరుపతి.

బ్రాంచీలు: వెంకటేశ్వరులు, పాపురాజు తోట, చీరాల పోస్టు, గుంటూరు జిల్లా, ఓగేటి జెరమాకృష్ణమూర్తి, పి. తోట, చీరాల.
దొడ్డా రాధాకృష్ణమూర్తి శెట్టి గారు, తంబల్లగుంట, కావలి పోస్టు.
శ్రీకంటం నాగేశ్వరరావుగారు, జానకిరామపేట, గూడూరు పోస్టు.

22,420 అడుగుల ఎత్తు గల మృగాధుని శిఖరాన్ని, 23,360 అడుగుల ఎత్తుగల త్రిశూల శిఖరాన్ని ఆరోహించేందుకై సెప్టెంబరు 20 వ తేదీన న్యూఢిల్లీనుంచి బయలుదేరిన మహిళా బృందం. భారతదేశంలో పూర్తి మహిళాదళం పర్వతారోహణకు వెళ్ళడం యిదే మొదటిసారి. చిత్రంలో ఎడమనుంచి కుడికి కుమారి దుర్గాగురుంగ్, కుమారి సుధ, శ్రీమతి సుజ్జాదేవర్, శ్రీమతి జోయా దాస్‌షత్ (నాయకురాలు: వయసు 62 సంవత్సరాలు), కుమారి ఉష కలరు.

విదేశాలతో ఒప్పందాలు

ఉపయోగించే భాషపై ప్రభుత్వం వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21: విదేశాలతో ఒప్పందాలు, సంధులు చేసుకునేటప్పుడు ఆ దేశం ఆ ఒప్పందాలను ఇంగ్లీషులోనే కాకుండా మరొకభాషలోకూ వ్రాసుకోవాలని పట్టుబట్టనప్పుడు భారత ప్రభుత్వం కూడా వాటిని హిందీలో కూడా వ్రాసుకోవాలని కోరదు.

1963 లో భారతదేశం విదేశాలతో 94 సంధులు, ఒప్పందాలు చేసుకున్నది. వాటిలో ఎనిమిదింటిని మాత్రమే హిందీలో వ్రాశారు. ఇందుకు కలకారణాన్ని వివరిస్తూ నేడు వేధుసభలో ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది.

లోక్‌సభ గడచిన సమావేశంలో కొంతమంది సభ్యులు విదేశాలతో చేసుకునే ఒప్పందాలకు ఉపయోగించే భాషలనుగూర్చి తెలుసుకొనగోరారు.

అనేక వ్యాపార, వరవతి ఒప్పందాలను పై విదేశాలతో సంతకాలు జరుగుతున్నందున అప్పటికప్పుడు ఆ ఒప్పందాలను హిందీలోకి అనువదింప చేయటానికి లగు సౌకర్యాలు ఎల్లవేళలా లభ్యంకావటం లేదని ప్రభుత్వ ప్రకటన తెల్పింది

అదేకాక ఢిల్లీలో సంప్రతింపులు జరిగేటప్పుడు ఆ ప్రతినిధివర్గం ఢిల్లీనుండి బయల్దేరి వెళ్ళేంతవరకు సంప్రతింపులు జరుగుతూ ఉంటవచ్చునని, ఆ సందర్భంలో అనువాదాలకు వ్యవధి ఉండకపోవచ్చు నని ప్రకటన పేర్కొన్నది.

ఢక్కాలో 144 సెక్షన్

ఢక్కా, సెప్టెంబరు 21: ఢక్కాలో కొన్ని ప్రాంతాలలో 144 సెక్షన్ క్రింద నిర్బంధాలు విధించబడినాయి. ఇవి నిరవధికంగా అమలుజరిగే పద్ధతి ద్యోతకం అవుతున్నది.

వైద్యము

దీర్ఘవ్యాధులు—నయముకావు అని ఇతర వైద్య విధానముద్వారా తీర్మానించబడినవి—విజయవంతముగా హోమియోపతిద్వారా బాగుచేయబడును. వివరములకు: Dr. K. V. Rao, Srinivasa Homeo Clinic, Ananthapur.

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు.

పెండరు నోటీసు

No. AA2/5445/64 తేది 15-9-64

న్యూ ఆర్ట్స్ కాలేజి అసెంబ్లీ హాలు భవనమునకు ఎక్స్‌టెన్షన్ ఏర్పరచుటకుసీలుచేయబడిన పెండర్లు రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు వారిచే 8-10-64 తేది సా॥ 4 గంటల వరకు కోరబడుచున్నవి.

షెడ్యూళ్ళు మరియు స్పెసిఫికేషనులకు వాని ఖరీదుకై రు. 2/- చెల్లిస్తూ రిజిష్ట్రారువారికి దరఖాస్తుచేసి పొందవచ్చును.

ఎ. ఎస్. సీతారామయ్య,
అసిస్టెంటు రిజిష్ట్రారు. (అకౌంట్సు)
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు

పెండరు నోటీసు

No. AA2/6933/64 Dt. 15 9-64

శ్రీ పి. తిరువేంగన్నరావు కాపురమున్న నెం. 5/34 సిరిపురంకాలనీలో కారుగారేజి నిర్మాణమునకు సీలువేయబడిన పెండర్లు రిజిష్ట్రారు, ఆంధ్రాయూనివర్శిటీ, వాల్తేరు వారిచే 9-10-64 తేదీ సా॥ 4 గంటల వరకు అందుకొనబడును.

షెడ్యూళ్ళు, స్పెసిఫికేషనులకు, వాని ఖరీదుకై రు. 4/- చెల్లించి రిజిష్ట్రారువారికి దరఖాస్తు పంపి పొందవచ్చును.

ఎ. ఎస్. సీతారామయ్య,
అసిస్టెంట్‌రిజిస్ట్రార్ (అకౌంట్సు),
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

క్రీడారంగం

తిరుపతిలో దేశస్థాయిలో విశ్వవిద్యాలయ పోటీల ఏర్పాటు

తిరుపతి, సెప్టెంబర్ 21: తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు అఖిలభారత స్థాయిలో పెక్కుపోటీలను యిక్కడ నిర్వహించనున్నారు.

ఈ పోటీల కార్యక్రమం, ఇతర వివరాలు దిగువ తెలుపబడినవి:

అఖిలభారత అంతర్విశ్వవిద్యాలయ టేబుల్ టెన్నిస్ పోటీలు—స్త్రీలకు—అక్టోబర్ ఎనిమిది నుంచి 15 వరకు.

అఖిలభారత అంతర్విశ్వవిద్యాలయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు—పురుషులకు 1965 జనవరి ఆరవతేదినుంచి 21 వ తేదీ వరకు.

అంతర్ కళాశాల గేమ్స్ టోర్నమెంటు (పురుషులకు)—అక్టోబర్ 19 నుంచి 26 వ తేదీవరకు—కర్నూలు వైద్యకళాశాలలో.

అంతర్ కళాశాల గేమ్స్ టోర్నమెంటు స్త్రీలకు 1965 జనవరి 18 నుంచి జనవరి తేదీవరకు తిరుపతిలో.

అంతర్ కళాశాల ఎథ్లెటిక్ పోటీలు—స్త్రీలకు, పురుషులకు—జనవరి 22, 23 తేదీలలో—తిరుపతిలో.

విశ్వవిద్యాలయ కళాశాల క్రీడోత్సవం (పురుషులకు, స్త్రీలకు)—జనవరి 29, 30 తేదీలలో తిరుపతిలో. (మ. వి.)

మద్రాసుకు ఇన్నింగ్స్ విజయం

మైసూర్‌పై పోటీలో

మద్రాసు, సెప్టెంబర్ 21: రంజీట్రాఫీ జాతీయ క్రికెట్ దక్షిణమండలం పోటీలో నేడు మద్రాసు మైసూర్ ఇన్నింగ్స్ 14 పరుగుల తేడాతో ఓడించింది. పోటీ ఒక్కగంటసేపు మాత్రమే జరిగింది.

ఈ విజయంవల్ల మద్రాసుకు ఎనిమిది పాయింట్లు లభించినవి.

హైదరాబాద్ మైసూర్‌ల పోటీ ఇక జరగవలసి వున్నది.

దక్షిణ మండలంలో మిగిలిన మూడిటి భారత్‌లో ఆస్ట్రేలియనుల పర్యటన ముగిసిన మీదట జరుగుతవి.

నేటి పోటీ స్కోరు సంక్షిప్త స్వరూపమిది:

మైసూర్: మొదటి ఇన్నింగ్స్-46. (ప్రభాకరరావు తొమ్మిది పరుగులకు మూడు వికెట్లు, కృపాల్‌సింగ్ 20 పరుగులకు ఐదువికెట్లు నష్టపరిచారు.)

మైసూర్: రెండవ ఇన్నింగ్స్-94 (ఏ. వి. జగన్నాథ్-50, కృపాల్‌సింగ్-34 పరుగులకు వాడుగు వికెట్లు, వెంకటరాఘవన్ 29 పరుగులకు నాలుగు వికెట్లు నష్టపరిచారు.)

జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీలు

హైదరాబాద్‌లో నిర్వహణ

హైదరాబాద్, సెప్టెంబర్ 21: 10 వ జాతీయ బాల్‌బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు హైదరాబాద్‌లో 1965 జనవరి 11 వ తేదీనుంచి 16 వ తేదీవరకు నిర్వహించబడగలవని భారత బాల్‌బాడ్మింటన్ సమాఖ్య గౌరవ కార్యదర్శి నేడు తెలియజేశారు.

ఆటగాళ్ళకు రైల్వే కన్సెషన్‌లు పునరుద్ధరించడానికి రైల్వేబోర్డు ఇటీవల చేసిన నిర్ణయంపట్ల సమాఖ్య కార్యవర్గం హర్షం వెలిబుచ్చింది. 150 కిలోమీటర్ల కనీస దూరం నియమం కూడా ఎత్తివేయాలని కోరింది.

పర్వతారోహణలో సోముకు శిక్షణ

తాడికొండ యువకుడు

తాడికొండ, సెప్టెం 21: డార్జిలింగ్ నందు అక్టోబరు 12 వ తేదీనుండి 35 ములపాటు జరుపబడు బేసిక్ మౌంటెనీరింగ్ కోర్సునకు భారతదేశమంతటినుండి ఎన్నిక చేయబడిన ఆరుగురు కోవర్ స్కౌట్సుతో గుంటూరుజిల్లా తాడికొండ నుండి శ్రీ సోము వెంకటేశ్వరరావు ఎన్నుకోబడ్డారు.

ఎవరెస్టు శిఖరజేత శ్రీ టెన్సింగ్‌నార్కే శిక్షకులతో హాజరుగా నుండురన, పర్వతారోహణకు సంబంధించిన మౌలికసూత్రములన్నియూ శిక్షణలకు నేర్పబడునని స్కౌట్సు అసిస్టెంటు స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ శ్రీ జి. రంగారావు తెలియజేశారు.

(మ. వి.)

సంగ్రహవార్తలు

మద్రాసులో జరుగుతున్న ఎమ్. యు. సి. ఫుట్‌బాల్ టోర్నమెంటులో 21 వ తేదీన మైనూర్ స్టేట్ పోలీసులకు, రిజర్వుబ్యాంకుకు మూడవసారి జరిగిన మ్యాచు ఎటూ గోలు కాకుండా "డ్రా" అయినది.

టోయో టిలింపిక్ పోటీలకు చెకోస్లొవాకియా 108 మంది క్రీడాకారులను సంపత్తుచున్నట్లు ప్రాగ్‌వార్త.

మలేసియా - ఇండోనీసియాల వివాదం

భారత్ ప్రతిపాదనకు సింహళం మద్దతు

కొలంబో, సెప్టెంబరు 21: కైరోలో జరుగనున్న విబంధ రాజ్యాల మహా సభలో ఇండోనీసియా, మలేసియాల మధ్య కల వివాదాన్ని పరిష్కరించటంలో తటస్థదేశాలకు మధ్యవర్తుల సంఘాన్ని ఒకటి ఏర్పాటు చెయ్యాలంటూ భారత దేశం చేసిన ప్రతిపాదనను సింహళం బలపరచవచ్చు.

జయటవారి బోక్కం అంతమొందినట్లయితే, ఆ రెండు ఆసియా రాజ్యాల మధ్య కల వివాదం శాంతియుతంగా పరిష్కారం అయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నదని సింహళం భావిస్తున్నట్లు, అధికార వర్గాలను ఉటంకిస్తూ పత్రికలు ప్రకటించాయి.

మలేసియా— ఇండోనీసియాల మధ్య మళ్లీ స్నేహం వర్ధిల్లాలని సింహళ ప్రభుత్వం కోరుతోందని రక్షణవిదేశీ వ్యవహారాల మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఫిలిక్స్‌డియాస్ బండారనాయకే ఇటవలే పార్లమెంటులో అన్నారు.

కనిస్టేబుల్ తంగయ్యకు పోలీసు పతకం

రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: విశిష్టమైన ధైర్య సాహసాలను ప్రదర్శించినందుకు కాహిమాలోని మలబారు స్పెషల్ పోలీసు 2వ బేటాలియన్ (మద్రాసు బేటాలియన్) లో పని చేస్తున్న పోలీసు కానిస్టబుల్ తంగయ్య ఇమాన్యుయల్‌కు పోలీసు పతకం ఇవ్వటానికి రాష్ట్రపతి అనుమతించారు.

శ్రీ ఇమాన్యుయల్ వాగ విద్రోహుల ముఠాతో తలబడవలసివచ్చినప్పుడు తన ప్రాణ రక్షణను చూసుకోకుండా అదర్శప్రాయమైన తన తత్పరతను ధైర్యాన్ని చూపించినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. నాగవిద్రోహులు మరి ఆయుధాలతో కాల్పులు జరిపారు. శ్రీ ఇమాన్యుయల్ ఒక చెట్టు వెనక ఉన్న ఏటవాలులో నిలబడి వెంటనే ఎదురు కాల్పులు జరిపారు. నాగవిద్రోహులు అసిస్టెంటు కమాండెంటును గురిచూసి కాల్పులు జరుపుతున్నట్లు ఆయన చూశారు. ఆయన ఆ అధికారిని విందామన్న చోటినుండి కదలనివ్వని పెచ్చరించారు. కాని ఆయనకు గాయం తగిలి క్రింద పడి పోయారు. దెబ్బ బాగా తగిలి రక్తం కారుతూ ఉన్నప్పటికీ లెక్క చేయకుండా ఆయన నాగవిద్రోహులపై కాల్పులు జరిపి ఇద్దరు లేక ముగ్గురిని గాయపరిచారు. నాగ విద్రోహులు పోలీసుల దాడిని ఎదుర్కొనలేక అడవిలోకి పారిపోయారు.

మద్రాసు వార్తలు

మద్రాస్‌లో ఆంధ్రా సన్నబియ్యం ధరలు

మద్రాస్, సెప్టెంబరు 21: కొన్నిరకాల ఆంధ్రా సన్నబియ్యానికి మద్రాస్ ప్రభుత్వము గరిష్ఠ ధరలను నిర్ణయించింది. అసాధారణ గెజెట్‌లో ప్రకటనద్వారా మద్రాస్, సెంగల్పట్, దక్షిణ ఆర్కాట్, తంజావూరు, తిరుచరాపల్లి, సేలంలో బంగారుతీగెకు క్వింటాల్‌కు టోకుధర రు. 77.05 లు, చిల్లరధర రు. 79.36, కిలో 0.79 పైసలు, మొలకొలుకులు (నెల్లూరు సన్నాలు) జి. ఇ. బి 24 (నెల్లూరు) టోకుధర రు. 82.50 లు, చిల్లరధర రు. 84.98, కిలోకు రు. 0.85 పైసలు.

ఇవిరెండిల్లాలో గరిష్ఠధరలు. ఈ విధంగా వున్నాయి. బంగారుతీగెలు కిలో క్వింటాల్‌కు టోకుధర రు. 77.76 లు, చిల్లరధర రు. 80.10 లు, కిలో 0.80 పైసలు; మొలకొలుకులు సన్నం (నెల్లూరు సన్నాలు) జి. ఇ. బి 248 టోకుధర రు. 93.27 లు, చిల్లరధర రు. 85.76 లు కిలో 0.86 పైసలు.

స్వతంత్రపార్టీ బహిరంగసభ

మద్రాస్, సెప్టెంబరు 21: స్వతంత్ర పార్టీ ఈనెల 23 వ తేదీ బుధవారం సా. 6-30 లకు గోఖలేహాల్లో బహిరంగసభ జరుగుతుందని మద్రాస్‌శాఖ స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ వి. ఎస్. శ్రీకుమార్ వ్రాస్తున్నారు. శ్రీయుతులు దండేకార్, యం. పి., రాజాజీ యస్. ఎస్. వరదాచారి ఎస్. నారాయణస్వామి ఉపన్యసిస్తారు.

కార్పరేషన్ కార్మికుల కోర్కెలు; మేయర్ సలహా

మద్రాస్, సెప్టెంబరు 21: మేయరు శ్రీ ఎస్. కృష్ణమూర్తితో సంప్రదింపులు ఫలితముగా కార్పరేషన్ కార్మికులు తమ కోర్కెల విషయమై పట్టుబట్టకుండా వుండాలని విజ్ఞప్తిచేశారు. లోగడ 10 వేలమంది బలగమువున్న కార్పరేషన్ కార్మికసంఘం నేటినుండి ఏమ్మె చేయదలచినట్లు నోటీసు ఇచ్చివున్నారు. సహకారసంఘం నిబంధనలు కార్మికులకు కూడా లాభించేట్టు మార్చనున్నట్లు, త్వరలోనే కార్మికసంక్షేమ ఉద్యోగమును సృష్టించనున్నట్లు మేయరు కార్మిక ప్రతినిధులకు తెలియజేశారు.

బర్మా నిర్వాసులకు సహాయం: కలెక్టర్లతో శ్రీచెట్టూర్ గోష్ఠి

మద్రాసు, సెప్టెం. 21: బర్మానుంచి వచ్చిన నిర్వాసులకు ఉద్యోగాలు కల్పించటం, వారివుపజీవనానికి ఋణాలు ఇప్పటంలాంటి విషయాలను గురించి చర్చించే నిమిత్తం సుదరాసు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శ్రీ ఎస్.కే. చెట్టూర్ మదరాసు, వెంగల్‌పట్టు, ఉత్తర్కాట్ జిల్లాల కలెక్టర్లతో నేడిక్కడ ఒక సమావేశం జరిపారు.

విద్యుచ్ఛక్తి బోర్డు చేరు. 4 కోట్లు ఋణం జారీ

ఐదుశాతం వడ్డీ: 12 ఏండ్లలో తిరిగిచెల్లింపు: సవ్యయి పథకాలపై అధ్యయన వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 21: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తిబోర్డు రు. 4 కోట్ల విలువకు ఋణాన్ని జారీ చేయాలని నిశ్చయించింది. 12 ఏండ్లు దాటాక ఇది తిరిగి చెల్లించబడుతుంది. వడ్డీ 5 శాతం. దీనిని రు. 99.50 పై. లకు విడుదలచేస్తారు.

బోర్డు అధ్యక్షుడు శ్రీ జె.వి. నరసింగరావు నేడు ఈ విషయం విలేకరులకు తెలియజేస్తూ అక్టోబరు 19 నుంచి 24 వరకు పనూళ్ళు స్వీకరించబడగలవని అవసరమయితే ఇంకా ముందుగానే ముగించబడుతుందని చెప్పారు. రాష్ట్రంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ శాఖలవద్దను, ఢిల్లీ, కలకత్తా, బెంగుళూరులో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల వద్దను, రాష్ట్రంలోని ప్రభుత్వ సబ్‌రిజిస్ట్రీలలోను పనూళ్ళు చేయబడుతాయని తెలిపారు. బోర్డుకుగల ఆస్తులను వివరిస్తూ వీటి పెట్టుబడి విలువ సుమారు 94 కోట్లు అని అన్నారు. ప్రభుత్వామోదంతో బోర్డు రు 996 లక్షల ప్రజాఋణం సేకరించిందని వెల్లడించారు. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తికి గిరాకీ ఎక్కువై సవ్యయి మించిపోతోందని, గత మార్చి ఆఖరువరకు 4642 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సవ్యయి అయిందని వివరించారు. ఈ ఏడాదిలో 800 గ్రామాలకు సవ్యయి చేసే కార్యక్రమం కలదని, ఇదిగాక పరిశ్రమలకు ఇతర సంస్థలకు విద్యుదంశజేయగలమని చెప్పారు. 1964-65 సంవత్సరానికి బోర్డు యొక్క పెట్టుబడి కార్యక్రమం విలువ రు 17 కోట్లు అన్నారు. ఇప్పుడు విడుదల చేయబడుతున్న బాండ్లు పూర్తిగా అమ్మకం కాగలవన్న ఆశను వ్యక్తంచేశారు.

కుసువై పంట: ఈ యేడు బాగా పండినట్లు

వెంకట్రామన్ వెల్లడి

మద్రాసు, సెప్టెం. 21: ఈ సంవత్సరం కుసువై పంట చాలా బాగా పండినట్లు కనిపిస్తున్నదని పరిశ్రమల మంత్రి శ్రీ ఎల్. వెంకట్రామన్ నేడు సువిశాలయం నడ్డన జరిగిన విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు. ఆయన తంజావూరు జిల్లాలో పర్యటించి నేడు తిరిగి వచ్చారు. లియ్యవు కొరతను ముఖ్యంగా పట్టు ప్రాంతాలకే పరిమితమైనట్లు మంత్రి చెప్పారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు; ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

గురువారం, సెప్టెంబరు 24

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం, 6-45 (విజయవాడనుండి రిలే) 7-15 సంకీర్తనం (భక్తి పాటలు) 7-30 ఎస్. సరోజ 7-45 సంగీత శిక్ష 8-15 విజయవాడలో.

మ. 11-45 (విజయవాడనుండి రిలే) 12-15 బి వరకు 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 (జనీమ 2-00 సుగం సంగీత్ 2-20 సారంగి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 బి వరకు 7-15 బి వరకు 7-45 (మద్రాస్ నుండి రిలే) 8-40 సుబద్ధ సంగీత్ 9-30 విజయవాడనుండి రిలే) 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ వరకు 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వరకు 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ. 11-45 ఎ వరకు 12-15 కె. బి. కె. మోహన్‌రాజు 12-30 ఎ వరకు 1-00 ఎమ్. సరోజ 1-30 ఎ వరకు 2-10 ఎమ్. సరోజ.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ వరకు 6-20 (గ్రామస్థుల కార్యక్రమం 7-30 రాష్ట్రీయకార్యవేదిక 7-45 ఎ వరకు 8-30

హైద్రాబాద్ వార్తలు

బంగారు నాణాల నిధి ఆవిష్కృతి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 21: ఇటీవల నాలుగు తులాలుపైగా బరువు ఉన్న 32 బంగారు నాణాల నిధి ఒకటి అనంతపురంజిల్లా, శివారం గ్రామానికి దక్షిణంగా పూరురానికి సమీపంలో బైటపడింది. కొంతమంది కూలీలు ఒపాలకోటు సమీపంలో రోడ్డుమరమ్మత్తు చేస్తూ ఉండగా ఈ నిధి బైటపడింది.

ఈ బంగారు నాణాలలో ప్రందానికి ఒక వైపున దేవనాగరి లిపిలో ఏవో వ్రాయబడి ఉన్నాయి. రెండవవైపున శివుడు, పార్వతి బొమ్మ ఉన్నది.

స్వతంత్రపార్టీ రాష్ట్రశాఖ ఎన్నికలు

హైదరాబాదు, సెప్టెం 21: రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో నియోజకవర్గాలవారీగా స్వతంత్రపార్టీ కమిటీలకు ఎన్నికలు అక్టోబరు 1 నుంచి ఎన్నికలు జరుగుతాయని కార్యదర్శి శ్రీ జి. హనుమంతరావు నిన్న తెలియజేశారు. అక్టోబరు 31 లోగా జిల్లా కార్యవర్గాల ఎన్నిక, నవంబరు 15 లోగా రాష్ట్ర సంఘ ఎన్నిక, జరుగుతాయి. రాష్ట్రంలో 399 మంది జీవితసభ్యులు, 6 గురు జీవిత కాలపు కార్యకర్తలు, 3967 మంది కార్యకర్తలు వున్నారు.

పాలడబ్బాలు అధికధరకు అమ్మిన వర్తకుల అరెస్టు

హైదరాబాదు, సెప్టెం 20: పిల్లల కోసం 'గ్లాక్సో' పాలడబ్బాను రు. 12 లకు అమ్మవలసుకు, కొతి రోడ్డులోని వింగ్స్ స్టోర్సు యజమాని వల్లిరాంను, 'అన్టర్ మిల్క్' డబ్బాను రు. 11-50 లకు అమ్మి నందుకు పురానీహవేలివద్ద గల సవరంగ్ స్టోర్సు యజమాని మిశ్రిలాల్‌ను, దేశరక్షణ నిబంధనల క్రింద ఇన్‌స్పెక్టరు శ్రీ పద్మారావు నిన్న పోలీసుల అదుపులోకి తీసుకున్నారు.

పురపాలక సంఘాధ్యక్షుల మండలి కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 20. ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాధ్యక్షుల మండలి కార్యవర్గము 27 వ తేదీ సా. 3 గంటలకు హైదరాబాద్‌లోని మండలి కార్యాలయంలో సమావేశమౌతుంది.

సెప్టెంబరు 30 తో పురపాలక సంఘాల పదవీకాలం పూర్తి అవుతున్నందువల్ల ఏర్పడే పరిస్థితి కార్యవర్గము చర్చిస్తారని మండలి కార్యదర్శి శ్రీ కె. నరసింహారావు ప్రకటిస్తున్నారు.

అచంట సాంఖ్యాయనశర్మ శత జయంతి

హైదరాబాద్, సెప్టెంబరు 20: అచంట సాంఖ్యాయనశర్మ శతజయంతి త్యుత్సవాలను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అక్టోబరు 18 న రవీంద్రభారతిలో ప్రారంభిస్తారని, మంత్రి శ్రీ మేకా రంగయ్యప్పారావు అధ్యక్షతవహిస్తారని శత జయంత్యుత్సవ సంఘ కార్యదర్శులు శ్రీ వెన్నేటి విశ్వనాథం తెలుపుతున్నారు.

రష్యా సైనిక సహాయాన్ని చైనాపై వినియోగించవచ్చు

ఎట్టి షరతులులేవని రాజ్యసభలో చవాన్ వెల్లడి: బ్రిటన్, అమెరికాలవైఖరిపై మంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21: భారత్‌కు సోవియెట్ రష్యా బాగ్దాదాంచేసిన సైనిక సహాయాన్ని చైనాపై వినియోగించవచ్చునని, సహాయానికి ఎటువంటి నిబంధనలుకాని, షరతులుకాని లేవని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో విశదం చేశారు.

అమెరికా, రష్యాలలో తాను నిర్వహించిన పర్యటనపై లోకసభలో చేసినటువంటి ప్రకటనే రాజ్యసభలోకూడా రక్షణమంత్రి చేశారు.

మిగ్ విమానాలు, రష్యానుంచి సహాయంగా లభించే ఇతర సైనికసామగ్రి చైనాపై వినియోగించవచ్చునా? అని శ్రీ అబ్దుల్ ఘని (స్వతంత్రుడు) ప్రశ్నించారు.

"శుభంగా ఉపయోగించవచ్చు. లేకపోతే ఎందుకు సహాయం తీసుకొంటున్నట్టు, తమాషానా? షరతులుకాని నిబంధనలుకాని ఏరకమైనవీలేవు" అని శ్రీ చవాన్ జవాబిచ్చారు.

శ్రీ వి. బి. వాజ్‌పాయ్ (జనసంఘం) పర్వతప్రాంత పోరాటదళాలకు అమెరికా సమకూర్చిన సామగ్రి పూర్తిగా చేరిందా? చేరకపోతే ఈ విషయమై వాషింగ్టన్ చర్చలలో రక్షణమంత్రి ప్రస్తావించారా?

శ్రీ చవాన్: ఈ తరగతి సహాయం ధారావాహికగా చేకూరేటి; ప్రస్తుతం చేరేమార్గం పడింది. వాషింగ్టన్‌లో నేను జరిపిన చర్చలలో ఈ విషయంకూడా ప్రస్తావనకు వచ్చింది.

"భారత రక్షణపటిమను వృద్ధిపరచేందుకు మిగ్ స్క్వాడ్రనులను, జలాంతర్గాములను సమకూర్చడానికి రష్యా సిద్ధపడినదిటకదా? ఈ విషయమై మంత్రి మరికొంత వివరణ చేస్తారా? అని శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నించారు.

పై ప్రకటనలో తాను అన్ని విషయాలు స్పష్టంచేశానని, అంతకుమించి ఏమీ చెప్పదలచలేదని రక్షణమంత్రి జవాబిచ్చారు.

పై ప్రకటనలో తాను అన్ని విషయాలు స్పష్టంచేశానని, అంతకుమించి ఏమీ చెప్పదలచలేదని రక్షణమంత్రి జవాబిచ్చారు.

శ్రీ సి. డి. పాండే అడిగిన ప్రశ్నకు శ్రీ చవాన్ సమాధానమిస్తూ భారత్‌లో తయారు చెయ్యబడే విమానాలు అభివృద్ధిపరచబడిన మిగ్-21 తరగతి విమానాలను అన్నారు. భారత్‌కు వచ్చనయిచేసే కొత్త మిగ్ విమానాలు కూడా మేలికకమన్నారు.

సోవియెట్ రష్యాలోనైతే అమెరికాలో భారత దేశం నిబంధన విధానాన్ని మెచ్చుకొన్నారా? అని శ్రీ భూపేష్‌గుప్తా, (కమ్యూనిస్టు) ప్రశ్నించారు.

అమెరికాలోకూడా భారత పరిస్థితులను, విధానాన్ని గురించి సుహృద్భావం ప్రదర్శిస్తున్నారని శ్రీ చవాన్ జవాబిచ్చారు.

ఇంకొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ నజాగోవన్ డాక్ పునర్నిర్మాణానికి బ్రిటన్ చెయ్యదలచిన సహాయం గురించి త్వరలోనే విశదంచేసి పున్నానన్నారు. ఈ సహాయాన్ని భారత్ సూత్రప్రాయంగా గుర్తించిందన్నారు. ముస్మందు ఈ విషయమై సవివరంగా సంప్రతింపులు సాగిస్తామన్నారు.

పాకిస్తాన్‌కు పెద్దనష్టం

భారతగస్తీ బృందాలతో పోరు ఫలితం

జమ్మూ, సెప్టెం 21: గత వారంలో కాశ్మీరాంతర్గత, బాంబ్ విభాగాలలో పాకిస్తానీ సైనికులు భారత గస్తీ బృందాలతో పోరుకు దిగి చాలా నష్టపడ్డారని వేడిక్కడ అధికార రీత్యా తెలియవచ్చింది.

పాక్ సైనికులలో ఎనిమిదిమంది అక్కడికక్కడే మరణించారని, మరి ముగ్గురిని లాగుకొనిపోతుండగా, మాచివారని తెలుస్తున్నది.

19 ఉదయం పాక్ గస్తీదళంవారు నౌషేరాకు వాయవ్యంగా భారత భూభాగంలోకి చొచ్చుకొనివచ్చి పిస్తోళ్లుపట్టుకొంటున్న భారత సైనికులపై ఆటోమాటిక్ ఆయుధాలతో కాల్పులు జరిపారు. అంతట భారతీయులు ఎదురు కాల్పులు జరిపారు.

ఆదే విభాగంలో నౌషేరాకు ఆగ్నేయంగా దాదాపు ఎనిమిదిమైళ్ల దూరంలో పాక్ దుండగీండ్రు సైనికుల మద్దతుతో భారత సరిహద్దును దాటారు. అనంతరం సంఘర్షణ జరిగింది. పాక్ సైనికులు ముగ్గురు పాకిస్తానీలను ఈడ్చుకొని వెళ్లారు.

శనివారం ఉదయం పూంఛ్‌కు ఈశాన్యంగా 10 మైళ్ళదూరంలోని భారత గస్తీ కేంద్రంపై పాకిస్తానీలు లేలికమరతుపాకులు, రైఫిల్సు, రైఫిల్ గ్రనేడ్‌లు ప్రయోగించారు. భారత సైనికులు ఏదురు కాల్పులు జరిపారు. పాకిస్తానీలలో బదుగురు మరణించారు. చాలా మందుగుండును వదిలి పరారీ అయినారు. దానిపై పాక్‌గుర్తులు వున్నవి. సమితి పరిశీలనలకు ఫిర్యాదు చేస్తున్నారు.

ఈ, ఆదివారాలలో ఛాంబ్ విభాగంలో పోరు విరమణశ్రేణి పొడవునా పాక్ సైనికులు అకారణంగా కాల్పులు సాగించారు.

మొత్తం తొమ్మిద సందర్భాలలో పాకిస్తానీలు యుద్ధవిరమణశ్రేణిని ఉల్లంఘించినట్టు సమితి పరిశీలకులకు ఫిర్యాదు చెయ్యడమైనది.

పి. వి. జి. రాజు బస మార్పు

వండీగర్, సెప్టెంబర్ 21: ఆంధ్ర విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజును ప్రభుత్వంపట్టభద్రానంతర వైద్య, వరిశోధన సంస్థమండి ఒక బంగాళాలోనికి మార్చారు. పంజాబు ప్రభుత్వం ఈ బంగాళాను ఆయనకోసం యిచ్చింది.

శ్రీ రాజు ఆరోగ్యపరిస్థితి క్రమేపీ మెరుగవుతున్నదని నేడు వెలువడిన వైద్యప్రకటన తెలియచేసింది. కారుప్రమాదంలో గాయపడ్డ శ్రీ రాజు మే 11 వ తేదీనుండి ఇక్కడ చికిత్స పొందుతున్నారు.

హిందూమత సంప్రదాయాల పరిరక్షణావశ్యకత

మద్రాసులో శ్రీ ఎస్. ఎస్. ఆప్టే ప్రసంగం: "విశ్వ హిందూపరిషత్తు" లక్ష్యాల వివరణ

మద్రాసు, సెప్టెంబరు 22: హిందూ సమాజాన్ని సంఘటితపరచి, పటిష్టం చేసేందుకు హిందూ మత ఆదర్శాలను, సంప్రదాయాలను ఆధునిక శాలానికి అనుగుణంగా తీర్చిదిద్ది, వ్యాపింప జేసేందుకు, విదేశాలలో నివసిస్తున్న హిందువులకు మత విషయాలనుబోధించి, సంఘటితపరిచేందుకు "విశ్వహిందూపరిషత్తు" ప్రయత్నిస్తోందని ఆ సంస్థ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస. ఆప్టే నిన్న ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో తెల్పారు.

భారతభూమిలో ఆవిష్కృతమైన నైతిక, ఆధ్యాత్మిక విలువలను గౌరవించి, అనుసరించే వారందరికీ నర్తించేట్లుగా హిందూమతానికి పునర్వచనం చెప్పుకొనటం జరిగిందని, ఈ నిర్వచనాన్ని అనుసరించి సిఖ్, జైన, బౌద్ధ మతాలుకూడా హిందూమత శాఖలుగానే భావించవలసి ఉంటుందనీ, ఆయన వివరించారు.

హిందూమతంలోని వివిధశాఖలకు చెందిన ప్రముఖులు, జిజ్ఞాసువులు, తత్వవేత్తలు గతనెల 29, 30 తేదీలలో బొంబాయిలో సమావేశమై ఈ సంస్థను (విశ్వ హిందూ పరిషత్తును) ఏర్పాటు చేశారనీ, మాస్టర్ తారాసింగ్, గ్యాని భూపేంద్రసింగ్ (శిరోమణి అకాలీదళం అధ్యక్షుడు), డా. కె. ఎం. మున్షీ, పంతుక్‌డోవే మహారాజ్, శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్, స్వామి శంకరానంద, బ్రహ్మచారి దత్తమూర్తి, వి. జి. దేశపాండే వంటి ప్రముఖులు ఆ సమావేశంలో పాల్గొన్నారని శ్రీ ఆప్టే చెప్పారు. శృంగేరి, కాంచీకామకోటి పీఠాధిపతులు, దేశంలోని పలువురు ఇతర ప్రముఖులు సంస్థ ఏర్పాటువల్ల హర్షం వ్యక్తంచేస్తూ సందేశాలు పంపారనికూడా ఆయన తెల్పారు.

ఈ పరిషత్తుకు రాజకీయాలతో సంబంధం ఉండదని, హిందూమత నైతిక, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించి, వ్యక్తి నొందించేందుకే ఇది కృషి చేయగలదనీ శ్రీ ఆప్టే పేర్కొన్నారు.

హిందూమతంలోని వివిధశాఖలకు చెందిన వారి విభిన్న ఆచార వ్యవహారాలలో ఈ పరిషత్తు జోక్యం కల్గించుకోదనీ, కొన్ని ప్రాతిపదిక సూత్రాలు ఆధారంగా హిందువుల సందరినీ సంఘటితపరచటమే దీని లక్ష్యమనీ ఒకప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

ఈ నాడు సుమారు 60 లక్షలమంది హిందువులు విదేశాలలో నివసిస్తున్నారని, వారు తమ మత సంస్కృతిని, సంప్రదాయాలను తెలుసుకోవాలని వాంఛిస్తున్నారనీ, వారికి విశ్వ హిందూ పరిషత్తు అవసరమైన తోడ్పాటు లభించేయగలదనీ వివరించారు.

బొంబాయిలో జరిగిన సమావేశం, విశ్వ హిందూ పరిషత్తుకు స్వామి చిన్మయానందను తాత్కాలిక అధ్యక్షుడుగా ఎన్నుకున్నదనీ, సంస్థ నిబంధనావళిని రూపొందించేందుకు, చట్టరీత్యా జరుగవలసిన ఇతర కార్యకలాపాలను నిర్వహించేందుకు ఒక సార్వభౌమ సంఘాన్ని ఏర్పాటు చేసిందనీ శ్రీ ఆప్టే తెలియజేశారు. 1966 లో జరుగనున్న కుంభమేళా సందర్భంగా ప్రయాగలో ఒక మహాసభను ఏర్పాటు చేసే నిమిత్తం తగు సన్నాహాలు చేయడానికి కూడా ఈ సంఘానికి అధికార మివ్వబడిందన్నారు.

పరిషత్తు కార్యనిర్వహణ యంత్రాంగం పనిచేసే శీర్షం తెన్నులను ప్రస్తావించి, ఇందు నిమిత్తం దేశాన్ని ఐదు మండలాలుగా విభజించటం జరుగుతుందనీ, మండల సంఘాలు ఆయా ప్రాంతాలలో ప్రచారం కొనసాగించి, సభ్యులను చేర్చుకోగలవనీ శ్రీ ఆప్టే తెలియజేశారు.

విలేఖరుల గోష్ఠిని ఏర్పాటుచేసిన శ్రీ ఎస్. సచ్చిదానందసిన్హా మాట్లాడుతూ, హిందువులను సంఘటితపరచి, హిందూ మతాన్ని, సంప్రదాయాలను పరిరక్షించుకొనవలసిన అవశ్యకత ఈ నాడు ఎంతైనా కలదన్నారు.

టాంకిన్ సింధుశాఖ ఉదంతానికి స్వస్తి

మెక్‌నమారా ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 20: టాంకిన్ సింధుశాఖలో గడచిన శుక్రవారంనాడు రెండు అమెరికన్ డెస్ట్రాయర్లకు ఎదురైన సంఘటన తాలూకు ఉదంతం ముగిసినట్టు అమెరికా ప్రభుత్వం పరిగణిస్తున్నది. కాని అసలు ఏం జరిగి ఉంటుందనే విషయాన్ని గురించి వార్తా పత్రికల వూహాగానాలు కొనసాగుతున్నాయి.

నిన్న రక్షణమంత్రి శ్రీ రాబర్ట్ మెక్‌నమారా క్లుప్తంగా ఒక ప్రకటన చేశారు. టాంకిన్ సింధుశాఖలో నిత్యకృత్యంగా రాత్రి గస్తీ తిరుగుతున్న రెండు అమెరికన్ డెస్ట్రాయర్లకు ఉత్తర వియత్నాం కోస్తాకు 42 మైళ్లదూరంలో గుర్తు తెలియని నాలుగు నౌకలు కనబడ్డాయని, ఆ నౌకలవేగం, తీరు చూస్తే వాటికి ద్రోహించాలన్న ఉద్దేశం కనబడిందని ప్రకటన పేర్కొన్నది. డెస్ట్రాయర్లు హెచ్చరిక కాల్పులుజరిపాయి. నౌకలు దగ్గరకు రావటం ప్రారంభించగానే అవి కాల్పులు జరిపాయి. తడనే ఆ నౌకలు మాయమైనాయి.

శ్రీ మెక్‌నమారా ప్రకటనతో ఈ సంఘటన ప్రవృత్తికి స్వస్తి చెబుతున్నట్టు కనబడుతున్నదని రక్షణశాఖవర్గంద్వారా తెలుస్తున్నది.

అమెరికా డెస్ట్రాయర్లు స్థిమితా ఆదేశాల కనుగుణంగా వర్తించాయని శ్రీ జాన్సన్ భావిస్తున్నారని తెలుస్తున్నది. ఆ నౌకలు ఎవరివో నిరూపింపబడనందున ఆయన చర్య తీసుకోవటానికి ఇష్టపడటంలేదని తెలుస్తున్నది.

తాంబరంలో డెంగూజ్వరాలు

మద్రాస్, సెప్టెంబరు 21: తాంబరం మునిసిపల్ ప్రాంతములోగతవారం 50మందికి డెంగూజ్వరానికి చికిత్స జరిగింది. ఇంకా నాలుగు రోజుకు 5 నుంచి 10 కేసులవరకు వస్తున్నాయి. ఉప్పెంనరికి వస్తున్న కేసుల్లో 20% డెంగూజ్వరము కేసులేనని మెడికల్ ఆఫీసరు చెప్పారు.

తమదేశంపై ఇండోనేషియా జరిపుతున్న దురాక్రమణను నిరోధించవలసిందిగా మలేసియా దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ డాటో ఇస్మాయిల్ ఇటీవల భద్రతామండలి సమావేశంలో విజ్ఞప్తిచేసినప్పటి చిత్రం. —యు. పి. ఐ.]

హిందూస్థాన్ టెలిప్రింటర్స్ సంస్థకు రు 170 లక్షలు అప్పు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: ప్రభుత్వ రంగంలోని హిందూస్థాన్ టెలిప్రింటర్స్ సంస్థకు వ్యాపార పరపతి లభింపజేయగల ఒక ఒప్పందంమీద, ఆ సంస్థ ప్రతినిధులు ఇటలీకి చెందిన ఒలివెట్టి అండ్ కంపెనీ ప్రతినిధులు నిన్న ఇక్కడ సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం క్రింద ఒలివెట్టి అండ్ కంపెనీ హిందూస్థాన్ టెలిప్రింటర్స్ సంస్థకు సుమారు రు 1 కోటి 70 లక్షలు విలువగల విదేశీద్రవ్యం వ్యాపార పరపతిగా సమకూర్చుతుంది. హిందూస్థాన్ టెలిప్రింటర్స్ సంస్థ ఇప్పుడు సాలుసరి 1300 టెలిప్రింటర్లు తయారు చేస్తోంది. ఈ సహాయాన్ని వినియోగించుకుని అది సాలుసరి ఒక షిఫ్టులో సుమారు 5400 టెలిప్రింటర్లు, రెండు షిఫ్టులలో 8500 టెలిప్రింటర్లు ఉత్పత్తి చేయగలుగుతుంది.

కర్మాగారం విస్తరణకు మొత్తం రు 1 కోటి 50 లక్షలు పెట్టుబడి పెట్టవలసి ఉంటుందని అంచనా. యంత్రాలకు, తదితర పరికరాలకు అవసరమయ్యే రు 40 లక్షలుకూడా ఈ అంచనాలో చేరింది. ప్రస్తుత ఒప్పందంక్రింద లభ్యం కానున్న రు 1 కోటి 70 లక్షల పరపతి నుంచి వీటిని తెప్పించుకోవచ్చు. మిగతా రు 1 కోటి 10 లక్షలు మనదేశంలోనే సమకూర్చుకోవలసిఉంటుంది వ్యాపారపరపతిలోమిగతామొత్తాన్ని టెలిప్రింటర్ల ఉత్పత్తికి అవసరమైన ముడిపదార్థాలు, తదితర వాడకం వస్తువులు తెప్పించుకునేందుకు వినియోగించుకోవచ్చు.

టెలిప్రింటర్ల ఉత్పత్తిలో సహకరించేందుకు హిందూస్థాన్ టెలిప్రింటర్స్ సంస్థ, ఒలివెట్టి అండ్ కంపెనీ నాలుగేళ్లక్రితం 1960 లో ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. దిగుమతిచేసుకున్న విడిభాగాలను కూర్చడంతో ఈ సంస్థ 1961 లో టెలిప్రింటర్ల ఉత్పత్తి ప్రారంభించింది. ఇప్పటికి విడిభాగాలలో 70% మనదేశంలోనే తయారు అవుతున్నాయి. వచ్చేసేటు నగుడి గడువనికి నూటికి నూరుపాళ్లు మనదేశంలో తయారైన విడిభాగాలనే వినియోగించుకుని 1300 టెలిప్రింటర్లు ఉత్పత్తి చేయటం జరుగుతుంది.

నాలుగవ ప్రణాళికాకాలంలో 30 వేల టెలిప్రింటర్లు కావలసివస్తాయని అంచనా.

ప్రస్తుతం కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి, బుణమొత్తాన్ని 10 ఏళ్లలో అర్థ సంవత్సరం వాయిదాలలో తీర్చుకోవచ్చు.

అహ్మదాబాదు, సెప్టెంబరు 21: వచ్చేడాది జనవరి తదనంతరం కూడారాష్ట్రశాసనసభా వ్యవహారాలకు ఇంగ్లీషువాడుకను కొనసాగించటానికి వీలిచ్చే అధికారాలిచ్చేందుకు నేడు గుజరాత్ శాసనసభ ఆమోదించింది.

రాజస్థాన్ లో ప్రైవేటు బడుల్లోపాక్ గ్రంథాలు

ఏమి చర్య తీసుకోవాలో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: రాజస్థాన్‌లోని ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యాలు పాకిస్తాన్ పట్ల విధేయత బోధించే పుస్తకాలు, పాకిస్తాన్ లో అచ్చయివచ్చిన పుస్తకాలు ఉపయోగింపబడుతున్నట్లు నేడు లోక్‌సభలో వెల్లడి చేయబడింది.

ఈ పాఠశాలలు ప్రభుత్వంచేత గుర్తింపబడినవి కావి, ప్రభుత్వసహాయాన్ని పొందుతున్నవిగావి కావు అని ఈ సందర్భంలో సభవారిముందు వుంచబడిన ప్రకటనలో విశదం చేయబడింది.

గత ఏప్రిల్‌లో శ్రీ వాజ్‌పాయ్ ఈ విషయమై తెలుసుకోవాలని కోరివున్నారు. అందుకు అనుగుణంగా ఇప్పుడు ఈ ప్రకటన సభకు సమర్పించబడింది.

ఈ ప్రకటనలో ఇంకా ఇట్లావుంది: ఇప్పుడు రాజస్థాన్ ప్రభుత్వం ఈ విషయంలో ఏమిచేయడమో ఆలోచిస్తున్నది. ఆ పుస్తకాలను నిషేధించి ప్రచారంలోని తొలగించడమా, లేక చట్టంప్రకారం చర్య నడిపించడమా అని ఆలోచిస్తున్నది. అంతేగాక ఇందుకోసం వేరేశాసనం చెయ్యడం అవసరమేమో గూడా పరిశీలిస్తున్నది.

పారిశ్రామిక, కార్మికుల గోష్ఠి

మదరాసు ఆకాశవాణిచే ప్రసార కార్యక్రమం

మదరాసు, సెప్టెం 21: ఆకాశవాణి మదరాసు కేంద్రం, పారిశ్రామిక కార్మికులకు ఒక గోష్ఠి ప్రచారాన్ని ప్రారంభించనున్నది. నిన్న యిక్కడ సమావేశమైన పారిశ్రామిక కార్యక్రమాల సలహా సంఘం, యీ ప్రతిపాదనను గురించి చర్చించింది. కార్మికుల విద్యాకేంద్రాలవద్ద, కార్మిక సంక్షేమవాడలవద్ద నిర్వహించబడుతున్న తరగతులు, యీ పారిశ్రామికగోష్ఠులకు ప్రాతిపదిక కాదగునని యీసంఘం భావించింది.

ఈ గోష్ఠి ప్రతినెలా నడుపగా రెండు వారాల్లో ఒక నిర్ణీతదినాన ప్రసారం అవుతుంది. మొదటివారం కార్మికులకు ఉత్సాహకరమైన ఒక చర్చగాని ప్రసంగంగాని ఉంటుంది. వీటిపైవచ్చే ప్రశ్నలకు వందేపోలకు రెండవవారం సమాధానాలు యిస్తారు.

బస్సుప్రమాదంలో 26 మంది మృతి

బగోటా, కొలంబియా, సెప్టెంబరు 21: కొలంబియా, ఈక్వెడార్ సరిహద్దు సమీపంలో ప్రయాణికులతో విపరీతంగా క్రిక్కిరిసి ఉన్న ఒక బస్సురోడ్డుమీదినుండి జారి క్రిందికి దొర్లిపడిపోగా మొత్తం 26 మంది మరణించారు, పదముగ్గురు గాయపడ్డారు. ప్రయాణికులలో పిల్లలు చాలామంది ఉన్నారు.

గోండా పర్మిషన్ వ్యవహారం

లోక్‌సభలో సేన్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21: గోండా పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్నికను గురించి ఆరోపణలున్నాయి అన్నటి యు. పీ. ముఖ్యమంత్రి (శ్రీ సి. బి. గుప్త) ప్రథమంగా పూర్వపు ప్రధానికి వ్రాసినవున్నట్లు న్యాయమంత్రి శ్రీ ఎ. కె. సేన్ నేడు లోక్‌సభకు తెలియజేశారు.

ఆ ఆరోపణంపై తమ విచారాన్ని కష్టాన్ని వ్యక్తంచేస్తూ, పూర్వప్రధాని అన్నటి ముఖ్యమంత్రికి ప్రత్యుత్తరం పంపారని, ఎన్నికల దరఖాస్తుద్వారా ఈ వ్యవహారం విచారణకు వస్తుందని తాము భావిస్తున్నట్లుగూడా ఆయన అందులో తెలియజేశారని శ్రీ సేన్ పేర్కొన్నారు.

ఈనెల 10 వ తేదీన శ్రీ సేన్ ఈ గోండా వ్యవహారంపై ఒక ప్రకటనచేసి వున్నారు. అందులో ఒక తప్పిదాలు వచ్చింది. దాన్ని సర్దుబాటు చేసుకుంటూ శ్రీ సేన్ నేడు ఈ ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలోపల "అసంగతపు" భాగాన్ని శ్రీ కామత్ నేడు సభవారిదృష్టికి తెచ్చారు.

న్యాయశాఖ మంత్రికి శాసనసభల వ్యవహారాలు

హైదరాబాదు, సెప్టెంబరు 21: ఇంతవరకు ముఖ్యమంత్రి క్రింద వుంటున్న "శాసనసభల వ్యవహారాల విభాగమును గౌరవనీయులు న్యాయశాఖమంత్రికి ఒప్పగించారు.

లాభములతోపాటు గౌరవంకూడా పొందాలి

శ్రేష్టమైన సామగ్రిని తయారు చేయండి. అప్పుడు మీ ముద్రగల సామగ్రికి మంచి పేరు, లాభములు రెండు వస్తాయి. శ్రేష్టమైన సామగ్రి తయారీకి మంచి యంత్రాలయిన RL, RI లేతులు అవసరం. శ్రేష్టమైన సామగ్రి తయారుచేయువారు, RL, RI లేతులే తప్పకుండా తీసికొంటారు. సాంకేతిక వివరములు 380 m/m డైయా స్వింగ్.

Kirloskar

తయారు చేయువారు:
ది మైసూరు కిర్లోస్కర్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: యంత్రవూర్ పి. ఒ., హరిహర్, (మైసూరు స్టేట్)

కిర్లోస్కర్ లేతులు - ప్రగతికి మార్గదర్శులు

వివరములకు సంప్రదించండి:
బాట్లిబాయ్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
3/153, బ్రాడ్వే, మద్రాసు-1.
10/16-456, మునిసిపల్ ఆఫీసు రోడ్, విజయవాడ.
రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.

ULKA-CTO-4 TE

ST64

— ఆరె! నీమేతిరుగుతేచిన

లారీ డ్రయివర్లకు ఎస్. టి. 64 అంటే అంత అభిమానం. భారతీయ రోడ్లు,రవాణా పరిస్థితులకు అనుగుణ్యంగా దీనిని నిర్మించారు. బలపత్తరమైన పక్క గోడల మూలంగా చాలా భారాన్ని వేయవచ్చు. ఇంటర్‌లాక్ టెడ్ పేటర్న్ మూలంగా, మరింతబాగా పనిచేస్తుంది. షోల్డర్ డిజైను అభివృద్ధిపరచడం మూలంగా వేడి బాగా పరచు కాని పగిలిపోయే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అదనంగా బలపరిచిన కార్‌కెస్ హెచ్చు రిట్రెడ్స్‌కు అవకాశం కల్పిస్తుంది. వీటన్నింటి మూలంగా మీ ఖర్చులు తగ్గుతాయి.

రహదారిపై ప్రయాణానికి ఎస్. టి. 64 నే సర్వదా ఎంచుకొనండి.

CEAT

సియెట్ టైర్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్‌వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
రాయదుర్గం	అనంతపురం
కోస్గి	కర్నూలు
బద్వేలు	కడప

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

రిజిస్టర్డు చిత్రకూట కొండమూలిక

21-10-64 పూర్ణిమవాడు పాలపాయసం (క్షీరంతో) తీసికుంటే బ్రహ్మచర్యం, రోగ్ముపడిశం, దగ్గు, వూపిరాడకపోవటం మొదలైన నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Nagababa Ayurvedashram, P.O. Chitrakot U.P.

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డు

టెండరు నోటీసు K-2

ఈ క్రింద వివరింపబడినట్లు హైదరాబాదులోనే సంజీవరెడ్డి నగర్ (యూసఫ్‌గూడ) మరియు హైదరాబాదులలో గృహములు నిర్మించుటకుగాను ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు యొక్క ఒకటవతరగతి రిజిస్టర్డు కంట్రాక్టర్లనుంచి సీలువేసిన టెండరులు హౌసింగ్ ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు వారిచే 28-10-1964 తేదీ మధ్యాహ్నం 3 గం॥ల వరకు అందుకొనబడి అదేరోజు మ॥ 3-30 గం॥లకు తెరువబడును.

సంజీవరెడ్డి నగర్ :

(1) గ్రూపు నెం I: ఇండ్ల రకములు: M1-2 నెం, M2-7 నెం, M6-1 నెం, మరియు L2-6 నెంబర్లు.
కాంట్రాక్టు విలువ: రు. 2,84,100
ధరావతు సొమ్ము రు. 7,100

(2) గ్రూపు నెం II: ఇండ్ల రకములు: L2-4 నెం, L3-8 నెం, LC-43 నెంబర్లు.
కాంట్రాక్టు విలువ: రు. 1,71,600
ధరావతు సొమ్ము: రు. 4,300

(3) గ్రూపు నెం III: ఇండ్ల రకములు: M8-21 నెంబర్లు.
కాంట్రాక్టు విలువ: రు. 3,06,600
ధరావతు సొమ్ము: రు. 7,670

(4) గ్రూపు నెం IV: ఇండ్ల రకములు: L2-19 నెం, L3-3 నెం, LC-38 నెంబర్లు.
కాంట్రాక్టు విలువ: రు. 2,90,100
ధరావతు సొమ్ము: రు. 7,255

(5) గ్రూపు నెం V: ఇండ్ల రకములు: M1-2 నెం, M2-2నెం, L2-14 నెం, మరియు L3-9 నెంబర్లు.
కాంట్రాక్టు విలువ: రు. 2,84,900
ధరావతు సొమ్ము: రు. 7,130

(6) గ్రూపు నెం VI: ఇండ్ల రకములు: LC-62 నెంబర్లు.
కాంట్రాక్టు విలువ: రు. 1,24,000
ధరావతు సొమ్ము: రు. 3,100

హైదరాబాదు :

ఇండ్ల రకములు: L2-25 నెంబర్లు
కాంట్రాక్టు విలువ రు. 2,60,000
ధరావతు సొమ్ము రు. 6,500

పై జెప్పబడిన ఒక్కొక్కదానికి పూర్తి చేయబడవలసిన కాలము మార్కుపెట్టి చేయబడిన తేదినుండి 8 నెలలు. కాంట్రాక్టు K2 ఫారములో యుండగలదు.

1. టెండరు డాకుమెంట్లు 22-10-64 నుండి 24-10-64 వరకు హౌసింగ్ ఇంజనీరువారి ఆఫీసులో, ఆఫీసు పనిచేయు కాలమునందు రూ. 15-81 చెల్లించి పొందవచ్చును.

2. పై జెప్పబడిన కాలములో హౌసింగ్ ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు వారి ఆఫీసు నందు, పనిచేయు కాలములో ప్లానులు, డిజైనులు, స్పెసిఫికేషనులు మరియు షెడ్యూల్సు వగైరా పరిశీలించవచ్చును.

3. టెండరు డాకుమెంట్లకై దరఖాస్తులను 21-10-64 తేదీకి తర్వాత తీసుకొనబడును.

4. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుపర్చిన కాంట్రాక్టుదారులే టెండరు చేయుటకు అర్హులు.

5. ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు వారు ఏ టెండరునూ లేక అన్ని టెండర్లను కాని ఎట్టి కారణములు చూపుచే నిరాకరించుటకు సర్వ అధికారములు కలిగియున్నది.

హౌసింగ్ ఇంజనీరు,
ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు,
హైదరాబాదు.

శ్రీ వెంకటరమణ ట్రావిల్ సర్వీసు
సంపూర్ణ దక్షిణ దేశ యాత్ర
కార్తీక ద్వీపమునకు తిరువణ్ణామలై దర్శనము
11-11-64 తేదీ శుభ ముహూర్తమున బయలుదేరును
40 రోజులు : : 64 క్షేత్రములు
శ్రీశైలం, హంపి, గోకర్ణం, మైసూరు, బెంగుళూరు, మధురై, తెన్‌కాశి, రామేశ్వరం, కుంభకోణం మొదలయిన క్షేత్రములు.
2 పూటలు భోజనముతో సహా III క్లాసు టికెట్టు 1 కి ... రు. 225/-
రాయలసీమవారు సీటు 1 కి అడ్వాన్సు ... ... రు. 25/-
వెళ్లింది త్వరగా సీట్లు భాయపరుచుకొనవలెను.
వివరములకు:
హెడ్ ఆఫీసు: కె. రామమూర్తి,
45/2, కోనేటి గడ్డ వీధి, చిరుత్తానూరు పోస్టు, (వయా) తిరుపతి.
బ్రాంచీలు: వెంకటేశ్వరులు, పాపురాజు తోట, చీరాల పోస్టు, గుంటూరు జిల్లా, ఓగేటి రామకృష్ణమూర్తి, వి. తోట, చీరాల.
దొడ్డా రాధాకృష్ణమూర్తి శెట్టిగారు, తంబల్లగుంట, కావలి పోస్టు.
శ్రీకింటం నాగేశ్వరరావుగారు, జానకిరామపేట, గూడూరు పోస్టు.

అనంతపురం సహకార మార్కెటింగ్ సంఘం

అనంతపురం, సెప్టెంబర్ 19: అనంతపురంజిల్లా సహకార మార్కెటింగ్ సంఘం అధ్యక్షులు శ్రీ జి. వెంకటరెడ్డిగారు కాలధర్మంచెందినందున, అధ్యక్షపదవికి ఆయన స్థానే (సస్తుత ఉపాధ్యక్షులు శ్రీ నస్పూరు రామాచార్యులుగారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లు సహకారానికి శ్రీ కె. వి. వేమారెడ్డిగారు అధ్యక్షత వహించారు. (స్వ. వి.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు, డైరెక్టరేటు ఆఫ్ ఆర్కియాలజీలో ఈ క్రింది తాత్కాలిక ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

I. జనియర్ డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజి (ఎపిగ్రాఫీ). జీతం: రూ. 500-30-650-40-850 మరియు రు. 100/- ప్రత్యేక జీతము.

అర్హతలు: ఎపిగ్రఫీ, ఇండోలజి, ఏన్షియంట్ హిస్టరీలలో ఎం. ఏ. 1 వ లేక 2 వ తరగతి మరియు భారత సాంప్రదాయ భాషలు అనగా పాలి, సంస్కృతము, తెలుగు, కన్నడం, అరబిక్ మరియు పర్షియన్ భాషల వ్రాతలలో పరిపూర్ణజ్ఞానముతో ఎపిగ్రఫీయందు అనుభవము కలిగియుండు లెలను. మరియు ఎక్కువ ప్రచురణలు చేసిన నిదర్శనము.

వయసు: 1-7-1964 నాటికి 45 సంవత్సరమునకు మించరాదు.

II. 2 అసిస్టెంటు డైరెక్టర్స్ ఆఫ్ ఆర్కియాలజి (ఎపిగ్రఫి) ఒక ఉద్యోగము ముల్కి అభ్యర్థికి కేటాయించబడినది. జీతము: రూ. 375-25-500-30-800 మరియు ప్రత్యేక జీతము 50 రూ.

అర్హతలు: ఎపిగ్రఫీ, ఇండోలజి, ఏన్షియంట్ హిస్టరీలో ఎం. ఏ డిగ్రీ 1 వ లేక 2 వ తరగతిలో మరియు భారత సాంప్రదాయ భాషలైన పాలి, ప్రాకృత, సంస్కృత, అరబిక్, తెలుగు మరియు కన్నడ వ్రాతప్రతులు పరిపూర్ణ జ్ఞానమును కలిగియుండవలెను. పర్షియన్ మరియు అరబిక్ వ్రాతప్రతులతో ఏప్రభుత్వ శాఖలోనైనను కనీసం 3 సంవత్సరముల అనుభవము లేక స్కూల్ ఆఫ్ ఆర్కియాలజి, భారత ప్రభుత్వమునుండి డిప్లమో కలిగియుండవలెను.

వయసు: 1-7-1964 నాటికి 45 సంవత్సరములకు మించరాదు.

III. 6 ఎపిగ్రాఫీ అసిస్టెంట్లు: (2 ఉద్యోగములు ముల్కి అభ్యర్థులకు కేటాయించబడినవి) జీతం: రు. 180-10-300-15-375.

అర్హతలు: ఏన్షియంట్ ఇండియన్ హిస్టరీ లేక ఇండోలజి లేక సంస్కృతము లేక ఏ యితర భారత సాంప్రదాయ భాషలోనైనను ఈ రాష్ట్రములోని ఒక యూనివర్శిటీనుండి గాని లేక మరియు గుర్తించబడిన యూనివర్శిటీ నుండి గాని ఎం. ఏ. లేక బి: ఏ. (ఆనర్సు) డిగ్రీ లేక

(ii) వివిధ వ్రాతలలో గల శాసనములను విడదీసి చదువుటలోను మరియు అనువదించుటలోను అనుభవము.

వయస్సు: 1-7-1964 నాటికి 45 సంవత్సరములకు మించరాదు.

IV. ఫోటోగ్రాఫర్: జీతం: రు. 150-7½-210-10-250.

అర్హతలు: (i) కనీసము III ఫారము లేక 8 వ తరగతి పాసయియుండవలెను. లేక సమాన అర్హత,

(ii) పేరుపొందిన ఫోటో స్టూడియోలో కనీసము 5 సంవత్సరములు పనిచేసియుండవలెను

వయస్సు: 1-7-1964 నాటికి 30 సంవత్సరములకు మించరాదు.

ప్రొబేషన్: పై ఉద్యోగములకు నియమించబడిన వ్యక్తులందరు ఉద్యోగనియామక తేదినుండి వరుసగా మూడు సంవత్సరముల కాలములో రెండు సంవత్సరములు ప్రొబేషనులో వుంచబడుదురు.

దరఖాస్తులు, మరియు గజిటెడ్ ఆఫీసరుచే అటెస్టు చేయబడిన సెర్టిఫికేట్లు కాపీలతోపాటు క్రింది సంతకపుదారునికి 28-9-64 తేదినగాని అంతకుముందుగాని చేరవలయును. ప్రభుత్వ ఉద్యోగులుదరఖాస్తులను సకాలములో చేరునట్లు తమ అధికారుల ద్వారా పంపవలయును లేదా ఇంటర్వ్యూ సమయమున తమ అధికారులనుంచి నిరాక్షేపణ పత్రమును దాఖలు చేయవలయును. నిర్ణీత అర్హతలు గల అభ్యర్థులు 30-9-1964 తేదినాడు ఉదయం 11 గం॥ల కు ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజి, గన్‌ఫౌండ్రి (నిజామ్ కాలేజి సమీపము)నకు తమ స్వంత ఖర్చుతో ఇంటర్వ్యూకు హాజరు కావలయును. వారికి వేరు యింటిమేనను ఏమి యివ్వబడదు.

సం/ మహమ్మద్ అబుల్ షహీద్ ఖాన్,
డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజి, ఆంధ్రప్రదేశ్,
హైదరాబాదు.

హైదరాబాదు—నయముకావు అని ఇతర వైద్య విధానముద్వారా తీర్మానింపబడినవి—విజయవంతముగా హోమియోపతిద్వారా బాగుచేయబడును. వివరములకు: Dr. K. V. Rao, Srinivasa Homeo Clinic, Ananthapur.

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు.

టెండరు నోటీసు

No. AA2/5445/64 తేది 15-9-64

న్యూ ఆర్ట్స్ కాలేజి అసెంబ్లీ హాలు భవనమునకు ఎన్‌క్లోసర్ ఏర్పరచుటకుసీలువేయబడిన టెండరు రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు వారిచే 8-10-64 తేదీ సా॥ 4 గంటల వరకు కోరబడుచున్నవి.

షెడ్యూళ్ళు మరియు స్పెసిఫికేషనులకు వాని ఖరీదుకై రు. 2/- చెల్లించి రిజిస్ట్రారువారికి దరఖాస్తుచేసి పొందవచ్చును.

ఎ. ఎస్. సీతారామయ్య,
అసిస్టెంటు రిజిస్ట్రారు. (అకౌంట్సు)
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు

టెండరు నోటీసు

No. AA2/6933/64 Dt. 15-9-64

శ్రీ పి. తిరువేంగన్నదాసు కాపురమున్న నెం. 5/34 సిరిపురంకాలనీలో కాయగూరేజి నిర్మాణమునకు సీలువేయబడిన టెండర్లు రిజిస్ట్రారు, ఆంధ్రాయూనివర్శిటీ, వాల్తేరు వారిచే 9-10-64 తేది సా॥ 4 గంటల వరకు అందుకొనబడును.

షెడ్యూళ్లు, స్పెసిఫికేషనులకు, వాని ఖరీదుకై రు. 4/- చెల్లించి రిజిస్ట్రారువారికి దరఖాస్తు పంపి పొందవచ్చును.

ఎ. ఎస్. సీతారామయ్య,
అసిస్టెంట్ రిజిస్ట్రార్ (అకౌంట్సు),
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.



22,420 అడుగుల ఎత్తు గల మృగధుని శిఖరాన్ని, 23,360 అడుగుల ఎత్తుగల త్రిశూల శిఖరాన్ని ఆరోహించేందుకై సెప్టెంబరు 20 వ తేదీన న్యూఢిల్లీనుంచి బయలుదేరిన మహిళా బృందం. భారతదేశంలో పూర్తి మహిళాదళం పర్వతారోహణకు వెళ్ళడం యిదే మొదటిసారి. చిత్రంలో ఎడమనుంచి కుడికి కుమారి దుర్గా గురుంగ్, కుమారి సుధ, శ్రీమతి సుజ్ఞాకేదార్, శ్రీమతి బోబో దాస్‌షాత్ (నాయకురాలు: వయసు 62 సంవత్సరాలు), కుమారి ఉష కలరు.

విదేశాలతో ఒప్పందాలు

ఉపయోగించే భాషపై ప్రభుత్వం వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21: విదేశాలతో ఒప్పందాలు, సంధులు చేసుకునేటప్పుడు ఆ దేశం ఆ ఒప్పందాలను ఇంగ్లీషులోనే కాకుండా మరొకభాషలోకూడా వ్రాసుకోవాలని పట్టుబట్టనప్పుడు భారత ప్రభుత్వం కూడా వాటిని హిందీలో కూడా వ్రాసుకోవాలని కోరదు.

1963 లో భారతదేశం విదేశాలతో 94 సంధులు, ఒప్పందాలు చేసుకున్నది. వాటిలో ఎనిమిదింటిని మాత్రమే హిందీలో వ్రాశారు. ఇందుకు కలకారణాన్ని వివరిస్తూ నేడు పార్లమెంటులో ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది.

లోక్‌సభ గడచిన సమావేశంలో కొంతమంది సభ్యులు విదేశాలతో చేసుకునే ఒప్పందాలకు ఉపయోగించే భాషలనుగూర్చి తెలుసుకొనగోరారు.

అనేక వ్యాపార, పరపతి ఒప్పందాలను పై విదేశాలలో సంతకాలు జరుగుతున్నందున అప్పటికప్పుడు ఆ ఒప్పందాలను హిందీలోకి అనువదించ చేయటానికి తగు సౌకర్యాలు ఎల్లవేళలా లభ్యంకావటం లేదని ప్రభుత్వ ప్రకటన తెల్పింది

అదేకాక ఢిల్లీలో సంప్రతింపులు జరిగే టప్పుడు ఆ ప్రతినిధివర్గం ఢిల్లీనుండి బయల్దేరి వెళ్ళేంతవరకు సంప్రతింపులు జరుగుతూ ఉంచవచ్చునని, ఆ సందర్భంలో అనువాదాలకు వ్యవధి ఉండకపోవచ్చు నని ప్రకటన పేర్కొన్నది.

ఢక్కాలో 144 సెక్షన్

ఢక్కా, సెప్టెంబరు 21: ఢక్కాలో కొన్ని ప్రాంతాలలో 144 సెక్షన్ క్రింద నిర్బంధాలు విధించబడినాయి. ఇవి నిరవధికంగా అమలుజరిగే పద్ధతి ద్యోతకం అవుతున్నది.

వైద్యము

దీర్ఘవ్యాధులు—నయముకావు అని ఇతర వైద్య విధానముద్వారా తీర్మానింపబడినవి—విజయవంతముగా హోమియోపతిద్వారా బాగుచేయబడును. వివరములకు: Dr. K. V. Rao, Srinivasa Homeo Clinic, Ananthapur.

క్రీడారంగం

తిరుపతిలో దేశస్థాయిలో విశ్వవిద్యాలయ పోటీల ఏర్పాటు

తిరుపతి, సెప్టెంబర్ 21: తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు అఖిలభారత స్థాయిలో పెక్కు పోటీలను యిక్కడ నిర్వహించనున్నారు.

ఈ పోటీల కార్యక్రమం, ఇతర వివరాలు దిగువ తెలుపబడినవి:

అఖిలభారత అంతర్విశ్వవిద్యాలయ టేబుల్ టెన్నిస్ పోటీలు-స్త్రీలకు-అక్టోబర్ ఎనిమిది నుంచి 15 వరకు.

అఖిలభారత అంతర్విశ్వవిద్యాలయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు-పురుషులకు 1965 జనవరి అరవతేదీనుంచి 21 వ తేదీ వరకు.

అంతర్ కళాశాలల గేమ్స్ టోర్నమెంటు (పురుషులకు)-అక్టోబర్ 19 నుంచి 26 వ తేదీవరకు-కర్నూలు వైద్యశాలలో.

అంతర్ కళాశాలల గేమ్స్ టోర్నమెంటు స్త్రీలకు 1965 జనవరి 18 నుంచి 21 వ తేదీవరకు తిరుపతిలో.

అంతర్ కళాశాల ఎథ్లెటిక్‌పోటీలు-స్త్రీలకు, పురుషులకు-జనవరి 22, 23 తేదీలలో-తిరుపతిలో.

విశ్వవిద్యాలయ కళాశాల క్రీడోత్సవం (పురుషులకు, స్త్రీలకు)-జనవరి 29, 30 తేదీలలో తిరుపతిలో. (మ. వి.)

మద్రాసుకు ఇన్నింగ్స్ విజయం

మైసూర్‌పై పోటీలో

మద్రాసు, సెప్టెంబర్ 21: రంజీట్రాఫీ జాతీయ క్రికెట్ దక్షిణమండలం పోటీలో నేడు మద్రాసు మైసూర్ ఇన్నింగ్స్ 14 పరుగుల తేడాతో ఓడించింది. పోటీ ఒక్క గంటసేపు మాత్రమే జరిగింది.

ఈ విజయంవల్ల మద్రాసుకు ఎనిమిది పాయింట్లు లభించినవి.

హైదరాబాద్ మైసూర్‌ల పోటీ ఇక జరగవలసి వున్నది.

దక్షిణ మండలంలో మిగిలిన మూడింటి భారత్‌లో ఆస్ట్రేలియనుల పర్యటన ముగిసిన మీదట జరుగుతవి.

నేటి పోటీ స్కోరు సంగ్రహ స్వరూపమిది:

మైసూర్: మొదటి ఇన్నింగ్స్-46. (ప్రభాకరరావు తొమ్మిది పరుగులకు మూడు వికెట్లు, కృపాల్‌సింగ్ 20 పరుగులకు ఐదువికెట్లు నష్టపరిచారు.)

మైసూర్: రెండవ ఇన్నింగ్స్-94 (వి. వి. జగన్నాథ్-50, కృపాల్‌సింగ్-34 పరుగులకు వాలుగు వికెట్లు, వెంకటరాఘవన్ 29 పరుగులకు వాలుగు వికెట్లు నష్టపరిచారు.)

జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీలు

హైదరాబాద్‌లో నిర్వహణ

హైదరాబాద్, సెప్టెంబర్ 21: 10 వ జాతీయ బాల్‌బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు హైదరాబాద్‌లో 1965 జనవరి 11 వ తేదీనుంచి 16 వ తేదీవరకు నిర్వహించబడగలవని భారత బాల్‌బాడ్మింటన్ సమాఖ్య గౌరవ కార్యదర్శి నేడు తెలియజేశారు.

ఆటగాళ్ళకు రైల్వే కన్సెషన్‌లు పునరుద్ధరించడానికి రైల్వేబోర్డు ఇటీవల చేసిన నిర్ణయంపట్ల సమాఖ్య కార్యవర్గం హర్షం వెలిబుచ్చింది. 150 కిలోమీటర్ల కనీస దూరం నియమం కూడా ఎత్తివేయాలని కోరింది.

పర్వతారోహణలో సోముకు శిక్షణ

తాడికొండ యువకుడు

తాడికొండ, సెప్టెం 21: దార్జిలింగ్ నందు అక్టోబరు 12 వ తేదీనుండి 35 ముసలోటు జరుగబడు బేసిక్ మౌంటెనీరింగ్ కోర్సునకు భారతదేశమంతటినుండి ఎన్నిక చేయబడిన ఆరుగురు శిక్షణార్థులలో గుంటూరుజిల్లా తాడికొండ నుండి శ్రీ సోము వెంకటేశ్వరరావు ఎన్నుకోబడ్డారు.

ఎవరెస్టు శిఖరజేత శ్రీ టెన్సింగ్‌నార్కే శిక్షకులలో వొకరుగా నుండునని, పర్వతారోహణకు సంబంధించిన మౌలికసూత్రములన్నియూ శిక్షితులకు నేర్పబడునని స్కౌట్సు అసిస్టెంటు స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ శ్రీ జి. రంగారావు తెలియజేశారు. (మ. వి.)

సంగ్రహవార్తలు

మద్రాసులో జరుగుతున్న ఎస్. యు. సి. ఫుట్‌బాల్ టోర్నమెంటులో 21 వ తేదీన మైసూర్ స్టేట్ పోలీసులకు, రిజర్వుబ్యాంకికి మూడవసారి జరిగిన మ్యాచు ఎటూ గోలు కాకుండా "డ్రా" అయినది.

టోయో లిలియిక్ పోటీలకు చెకోస్లొవాకియా 108 మంది క్రీడాకారులను పంపుతున్నట్లు ప్రాగ్‌వార్త.

మలేసియా - ఇండోనీసియాల వివాదం

భారత్ ప్రతిపాదనకు సింహళం మద్దతు

కొలంబో, సెప్టెంబరు 21: క్వెరోలో జరుగనున్న విజయ రాజ్యాల మహా సభలో ఇండోనీసియా, మలేసియాల మధ్య కల వివాదాన్ని పరిష్కరించటంలో తప్పదేందుకు మధ్యవర్తుల సంఘాన్ని ఒకటి ఏర్పాటు చెయ్యాలంటూ భారత దేశం చేసిన ప్రతిపాదనను సింహళం బలపరచవచ్చు.

బయటవారి జోక్యం అంతమొందినట్లయితే, ఆ రెండు ఆసియా రాజ్యాల మధ్య కల వివాదం శాంతియుతంగా పరిష్కారం అయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నదని సింహళం భావిస్తున్నట్లు, అధికార వర్గాలను ఉటంకిస్తూ వార్తికులు ప్రకటించారు.

మలేసియా—ఇండోనీసియాల మధ్య మళ్లీ స్నేహం వర్ధిల్లాలని సింహళ ప్రభుత్వం కోరుతుందని రక్షణవిదేశీ వ్యవహారాల మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఫిలిప్‌డియాస్ బండారనాయకే ఇటవీల పార్లమెంటులో అన్నారు.

కనిస్టేబుల్ తంగయ్యకు పోలీసు పతకం

రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: విశిష్టమైన శౌర్య సాహసాలను ప్రదర్శించినందుకు కొచిహార్‌లోని మలబారు స్పెషల్ పోలీసు 2వ బేటాలియన్ (మద్రాసు బేటాలియన్) లో పని చేస్తున్న పోలీసు కానిస్టేబుల్ తంగయ్య ఇమాన్యుయల్‌కు పోలీసు పతకం ఇవ్వటానికి రాష్ట్రపతి అనుమతించారు.

శ్రీ ఇమాన్యుయల్ వాగ విద్రోహుల ముఠాతో తలబడవలసివచ్చినప్పుడు తన ప్రాణ రక్షణను చూసుకోకుండా అదర్శప్రాయమైన సేవా తత్పరతను ధైర్యాన్ని చు పించినట్టు ప్రభుత్వం పేర్కొన్నది. నాగవిద్రోహులు పదర ఆయుధాలతో కాల్పులు జరిపారు. శ్రీ ఇమాన్యుయల్ ఒక చెట్టు వెనక ఉన్న ఏటవాలులో నిలబడి వెంటనే ఎదురు కాల్పులు జరిపారు. నాగవిద్రోహులు అసిస్టెంటు కమాండెంటును గురిచూసి కాల్పులు జరుపుతున్నట్లు ఆయన చూశారు. ఆయన ఆ అధికారిని వించున్న చోటినుండి కదలనద్దని హెచ్చరించారు. కాని ఆయనకు గాయం తగిలి క్రిందికి దొర్లి పోయారు. చెట్టు బాగా ఆగిలి రక్తం కారుతూ ఉన్నప్పటికీ లెక్క చేయకుండా ఆయన నాగవిద్రోహులపై కాల్పులు జరపి ఇద్దరు లేక ముగ్గురిని గాయపరిచారు. నాగ విద్రోహులు పోలీసుల దాడిని ఎదుర్కొన లేక అడవిలోకి పారిపోయారు.

మదరాసు వార్తలు

మద్రాసులో ఆంధ్రా సన్నబియ్యం ధరలు

మద్రాసు, సెప్టెంబరు 21: కొన్నిరకాల ఆంధ్రా సన్నబియ్యానికి మద్రాసు ప్రభుత్వము గరిష్ఠ ధరలను నిర్ణయించింది. అసాధారణ గెజెట్‌లో ప్రకటనద్వారా మద్రాసు, చెంగల్పట్, దక్షిణ ఆర్కాట్, తంజావూరు, తిరుచిరాపల్లి, సేలంలో బంగారుతీగెలకు క్వింటాలుకు టోకుధర రు. 77.05 లు, చిల్లరధర రు. 79.36, కిలో 0.79 పైసలు, మొలకొలుకులు (నెల్లూరు సన్నాలు) జి. ఇ. బి 24 (నెల్లూరు) టోకుధర రు. 82.50 లు, చిల్లరధర రు. 84.98, కిలోకు రు. 0.85 పైసలు.

ఇతరజిల్లాల్లో గరిష్ఠధరలు ఈ విధంగా వున్నాయి. బంగారుతీగెలు కిడీ క్వింటాలుకు టోకుధర రు. 77.76 లు, చిల్లరధర రు. 80.10 లు, కిలో 0.80 పైసలు, మొలకొలుకులు సన్నం (నెల్లూరు సన్నాలు) జి. ఇ. బి 248 టోకుధర రు. 93.27 లు, చిల్లరధర రు. 85.76 లు కిలో 0.86 పైసలు.

స్వతంత్రపార్టీ బహిరంగసభ

మద్రాసు, సెప్టెంబరు 21: స్వతంత్ర పార్టీ తరపున 23 వ తేదీ బుధవారం సా. 6-30 లకు గోఖలేహాల్లో బహిరంగసభ జరుగుతుందని మద్రాసులోని స్వతంత్రపార్టీ కారదర్శి శ్రీ వి. ఎస్. శ్రీకుమార్ (వాస్తున్నారు. శ్రీయుతులు దండేకార్, యం. పి., రాజాజీ యస్. ఎస్. వరదాచారి ఎస్. నారాయణస్వామి ఉపన్యసిస్తారు.

కార్పరేషన్ కార్మికుల కోర్కెలు: మేయర్ సలహా

మద్రాసు, సెప్టెంబరు 21: మేయరు శ్రీ ఎస్. కృష్ణమూర్తితో సంప్రదింపులు ఫలితముగా కార్పరేషన్ కార్మికులు తమ కోర్కెల విషయమై సట్టుబట్టకుండా వుండాలని విన్నవించారు. లోగడ 10 వేలమంది బలగమువున్న కార్పరేషన్ కార్మికసంఘం వేటినుండి సమ్మె చేయదలచినట్లు నోటీసు ఇచ్చివున్నారు. సహకారసంఘం నిబంధనలు కార్మికులకు కూడా లాభించేట్టు మార్చనున్నట్లు, త్వరలోనే కార్మికసంక్షేమ ఉద్యోగమును సృష్టించనున్నట్టు మేయరు కార్మిక ప్రతినిధులకు తెలియజేశారు.

బర్మా నిర్వాసులకు సహాయం: కలెక్టర్లతో శ్రీచెట్టూర్ గోష్ఠి

మద్రాసు, సెప్టెం. 21: బర్మానుంచి వచ్చిన నిర్వాసులకు ఉద్యోగాలు కల్పించటం, వారిపునరావాసానికి ఋణాలు ఇవ్వటంలాంటి విషయాలను గురించి చర్చించే నిమిత్తం మద్రాసు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శ్రీ ఎస్.కే. చెట్టూర్ మదరాసు, చెంగల్‌పట్టు, ఉత్తర్కాట్ జిల్లాల కలెక్టర్లతో నేడిక్కడ ఒక సమావేశం జరిపారు.

విద్యుచ్ఛక్తి బోర్డు చే రు. 4 కోట్లఋణం జారీ

ఐదుశాతం వడ్డీ: 12 ఏండ్లలో తిరిగిచెల్లింపు: సన్నయి పథకాలపై అధ్యయని వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 21: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తిబోర్డు రు. 4 కోట్ల నిలువరకు ఋణాన్ని జారీ చేయాలని నిశ్చయించింది. 12 ఏండ్లు దాటాక ఇది తిరిగి చెల్లించబడుతుంది. వడ్డీ 5 శాతం. దీనిని రు. 99.50 పై. లకు విక్రయించేస్తారు.

బోర్డు అధ్యక్షుడు శ్రీ జె.వి. నరసింగరావు నేడు ఈ విషయం విలేఖరులకు తెలియజేస్తూ అక్టోబరు 19 నుంచి 24 వరకు ఎనూళ్ళు స్వీకరించబడగలవని అవసరమయితే ఇంకా ముందుగానే ముగింపబడుతుందని చెప్పారు. రాష్ట్రంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ శాఖలవద్దను, ఢిల్లీ, కలకత్తా, బెంగుళూరులలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల వద్దను, రాష్ట్రంలోని ప్రభుత్వ సబ్‌ట్రెజరీలలోను వసూళ్లు చేయబడుతాయని తెలిపారు. బోర్డుకుగల ఆస్తులను వివరిస్తూ వీటి పెట్టుబడి విలువ సుమారు 94 కోట్లు అని అన్నారు. ప్రభుత్వామోదంతో బోర్డు రు 996 లక్షల ప్రజాఋణం సేకరించిందని వెల్లడించారు. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తికి గిరాకి ఎక్కువై సన్నయిని మించిపోతోందని, గత మార్చి ఆఖరువరకు 4642 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సన్నయి అయిందని వివరించారు. ఈ ఏడాదిలో 800 గ్రామాలకు సన్నయి చేసే కార్యక్రమం కలదని, ఇదిగాక పరిశ్రమలకు ఇతర సంస్థలకు విస్తరింపజేయగలమని చెప్పారు. 1964-65 సంవత్సరానికి బోర్డు యొక్క పెట్టుబడి కార్యక్రమం విలువ రు 7 కోట్లు అన్నారు. ఇప్పుడు విడుదల చేయబడుతున్న బాండ్లు పూర్తిగా అమ్మకం కాగలవన్న ఆశను వ్యక్తంచేశారు.

కురువై పంటు: ఈ యేడు బాగా పండినట్లు

వెంకట్రామన్ వెల్లడి

మద్రాసు, సెప్టెం. 21: ఈ సంవత్సరం కురువై పంట చాలా బాగా పండినట్లు కనిపిస్తున్నదని పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ నేడుపనివిలాయం సమీప ప్రజా విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు. ఆయన తంజావూరు జిల్లాలో పర్యటించి నేడు తిరిగి వచ్చారు. వీయ్యపు కొరతను ముఖ్యంగా పట్టు ప్రాంతాలకే పరిమితమైనట్లు మంత్రి చెప్పారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు; ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

గురువారం, సెప్టెంబరు 24

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం, 6-45 (విజయవాడనుండి రిలే) 7-15 సంకీర్తనం (భక్తి పాటలు) 7-30 ఎస్. నరోజ 7-45 సంగీత ఋషి 8-15 విజయవాడవారి.

మ. 11-45 (విజయవాడనుండి రిలే) 12-15 బి వరకు 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 గ్రామీణ 2-00 సుగం సంగీత్ 2-20 సారంగి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 బి వరకు 7-15 బి వరకు 7-45 (మద్రాసునుండి రిలే) 8-40 సుబద్ధసంగీత్ 9-30 విజయవాడనుండి రిలే) 10-35 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ - బి

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రాత్రి 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ వరకు 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వరకు 9-00

విజయవాడ గృహదహనాలకేసు :

అచ్చుమ్మకు కమ్యూనిస్టుపార్టీతో సంబంధం వుండనడం అబద్ధం

ముద్దాయి పోతరాజు వాంగ్మూలం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

లండన్, సెప్టెంబర్. 21: నిజాము ఫైజ్జాన్ చేట గృహదహనాల కేసు నేడు స్పెషల్ జడ్జి సెషన్ కోర్టులో ఏడవ రోజు విచారణ కొనసాగింది.

ఈ రోజు ముద్దాయిల వాంగ్మూలాలను వ్యాఖ్యాధిపతి శ్రీ సి.వి. అవధాని లిఖింపజేస్తున్నారు.

మొదటి ఇద్దరు ముద్దాయిల తమ్ము పోతరాజు తన స్టేట్‌మెంటులో ఇలా చెప్పారు. "నేను 10—15 ఏళ్ళుగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా పని చేస్తున్నాను. మొదటి సాక్షి కాకెవుసు సూర్యనారాయణను ఇక్కడ ఈ కోర్టులోనే తప్ప మరెక్కడా ఎప్పుడూ చూడలేదు. ఎన్నికలలో గాని, పార్టీ కార్యకలాపాలలో గాని సూర్యనారాయణ ఏనాడూ పాల్గొనలేదు. తాను కమ్యూనిస్టు పార్టీ అభిమానిని సాక్షి చెప్పినదానిలో సత్యం లేదు. అది సర్వాబద్ధం. నేను శాసన సభ్యునికావడం వల్ల జేబదలలో చాలా మందికి తెలిసి ఉంటాను. నేను చిట్టి నగర్‌లో ఉంటున్నాను. రెండవ ముద్దాయి రామచంద్రరాజు టేలర్ పేటలో కాపురం, చిట్టి నగర్‌లో కాదు. 3, 4 ముద్దాయిలు టేలర్‌పేటలోనే ఉంటున్నట్లు సాక్షి చెప్పినది నిజమే.

గత 25 ఏళ్ళనాను, 10—15 సం వత్సరాలుగా నేను కార్యదర్శిగా పని చేస్తున్న కమ్యూనిస్టు పార్టీ ఒకటిగానే ఉంది. అదే వాయకత్వం క్రింద—నా కార్య దర్శిత్వం క్రింద ఆదే పార్టీ కార్యాలయంలో పార్టీ తన కార్యక్రమాలను కొనసాగిస్తూ ఉంది. నేను, రామచంద్రరాజు పార్టీ కార్యకర్తలం. 3, 4, 5 ముద్దాయిలు పార్టీ సభ్యులు కారు. వారికి పార్టీతో సంబంధంలేదు.

"5 వ ముద్దాయి శీలం అచ్చమ్మ ఎక్కడ కాపురం ఉంటున్నదో నాకు తెలియదు. నాకు 10—12 ఏళ్ళుగా కమ్యూనిస్టు పార్టీతో సంబంధం ఉన్నదనడం సర్వాబద్ధం.

"1952 55 లలో నేను జనరల్ ఎన్నికలలో పోటీ చేసిన మాట వాస్తవమే. 1946 నుంచి ప్రతి ఎన్నికలలోనూ పోటీ చేస్తున్నాను. నా కొరకు శ్రీ సూర్యనారాయణ పని చేశానన్నమాట అబద్ధం. 1957 లో మా పార్లమెంటుకు 62 లో అసెంబ్లీకి పోటీ చేసినమాట నిజమే. కాని సూర్యనారాయణ నా కొరకు ఎప్పుడూ పని చేయలేదు.

"రెండవ ముద్దాయి, మునిసిపల్ ఎన్నికలలో పోటీ చేసినమాట నిజమే. ఆయన కోసం సూర్యనారాయణ పని చేశానని చెప్పిన దాంట్లో నిజం లేదు.

"మూడవ ముద్దాయి పి. వాగీశ్వరరావు మునిసిపల్ ఛానీ క్లీనింగ్ శక్షనలో పని చేస్తున్నాడనేది యదార్థమే. 4 వ ముద్దాయి ఐజాక్ మునిసిపాలిటీలో ఫిట్టర్‌గా పని చేయడం నాకు తెలుసు. సూర్యనారాయణ, అచ్చమ్మ కలసి మా పార్టీకి పని చేశారన్నది అబద్ధం.

"ఏకాలంధ్ర ప్రెస్ రాష్ట్ర కమిటీ అరెస్టులోనిది. నాకూ—విజయవాడ పట్టణ కమిటీకి—ఆ ప్రెస్‌కు సంబంధించిన ఏ విషయంలోనూ సంబంధం లేదు. ఆ ప్రెస్‌కు పీపుల్స్ వేము తనకు ఇప్పించాడని సూర్యనారాయణ చెప్పినదానిలో నిజంలేదు. విశాలాంధ్ర ప్రెస్ దాని మేనేజిమెంట్ వేరుగా ఉన్నాయి.

"మేమంటే సాక్షి సూర్యనారాయణకు గౌరవం అన్న విషయం తెలియదు. ఆయనకు మేము కమ్యూనిస్టు పార్టీతో సంబంధం లేదు. కమ్యూనిస్టులు దౌర్జన్యవాదులని చెప్పడం ఆ పార్టీపై దుష్ప్రచారం చేయడం మాత్రమే. పార్టీలో చీలికలను గురించి అతడు చెప్పినదంతా అభూతకల్పన.

జూన్ 11 వ తేదీ సాయంకాలం అచ్చమ్మను సూర్యనారాయణ రిక్షాలో తీసుకు వచ్చాడన్నదంతా అబద్ధం. సీతన్నపేటలో యువజన సంఘ కార్యాలయాన్ని ఈ సంఘటనకు ముందు రెండు మాసములు పూర్వమే కార్యాలయం ఉన్న భవనాన్ని పడిపోవడం వల్ల ఖాళీ చేయబడిందని నాకు తెలుసు. అక్కడ నేనూ, తక్కిన ముగ్గురమూ సమావేశమైనట్లు, అందరికీ అచ్చమ్మను తీసుకు వచ్చినట్లు సూర్యనారాయణ చెప్పిన విషయం అబద్ధం. ఆ రోజున మేము అక్కడ సమావేశం కాలేదు. నేను వారిత మిత్రవారులపై కక్ష తీర్చుకునేందుకు వారి ఇళ్లు తగలబెట్టాలని సాక్షి చెప్పడం దారుణం. సత్యం ఎంతమాత్రం లేదు. హరిజన ప్రాణహానియం కలుగుతుందన్న భయంలో ఈ విషయం మరెవరి తనూ చెప్పలేదని సూర్యనారాయణ చెప్పడంలో నిజం లేదు. నేను ప్రాణహానియం గాని, భయంగాని కల్పించే చర్యలు ఎన్నడూ చేయలేదు. సూర్యనారాయణ రాజమండ్రి ప్రయాణం విషయం నాకు తెలియదు. అచ్చమ్మ కాలు 5 నిళ్లక్రితం విరిగిపోయిందన్న సంగతి కూడ తెలియదు.

"రెండవ సాక్షి కోటరాజు బావినీడు జూన్ 11 సాయంకాలం యువజన సంఘం ఆఫీసు వద్ద చూశానడం అబద్ధం.

నెల్లూరు వెంకటేశ్వర్లు ఇంటి వద్దనే 12 వ తేదీ ఉదయం 5 గంటల ప్రాంతంలో ముద్దాయి శీలం అచ్చమ్మ చుట్టుకాల్చుకొంటూ నిలబడినట్లు చెప్పిన విషయాలు తాను చర్చి రోడ్డుపై ముగ్గురు వ్యక్తులను పరుగెత్తుకుపోవడాన్ని చూడడం నాకు తెలియవు. పాచ్చా చన్నయ్య సాక్ష్యంలో చెప్పినవి కూడ తెలియవు. ఆరవ సాక్షి జాకోబ్ చెప్పిన సంగతులు నాకు తెలియవు.

"8 వ సాక్షి చదలవాడ పూర్ణచంద్రరావు జూన్ 12 ఉదయం 5 గం. లకు లక్ష్మీ ఎ. పి. పాక్. 36 లారీలో ఆకిలిపల్లి వెడుతూ రోడ్ క్రాసింగ్‌వద్ద గేటు వేసి ఉన్నందున ఆపాడని తెలియదు. అక్కడ నన్ను చూశాడని చెప్పినది అబద్ధం. నేను సైకిళ్లపై ఆ గేట్ వద్దనుంచి వెళ్లిపోయానని చెప్పడం అబద్ధం. పూర్ణచంద్రరావు మంటలను చూడడం, పోలీసు స్టేషనుకు వెళ్లడం మున్నగు విషయాలు నాకు తెలియవు.

నేను అతివాదవర్గ నాయకుడనని సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ రాయన్న చెప్పడం అబద్ధం. నేను కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తనే. పార్టీలో అతివాద, మితవాద వర్గాలు లేవు. 2 వ ముద్దాయి రామచంద్రరాజు మునిసిపల్ కౌన్సిలరు. నా సహచరుడేగాని, అనుచరుడు కాడు.

"విజయవాడలో ఒకే కమ్యూనిస్టుపార్టీ మొదటినుండీ నా నాయకత్వాన పని చేస్తూ ఉన్నది. అయితా రాములు కృష్ణలంకలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్త. వందనాని వెంకట రత్నంగారు ఆయన ఏనాడూ అనుచరుడు కాదు.

"కమ్యూనిస్టు పార్టీలో సిద్ధాంత, రాజకీయ నిబేధాలు ఉన్నాయి. అవి పార్టీ కక్షలకు, కొట్లాటలకు దారితీసే రూపంలో ఎప్పుడూ లేవు. ఉండవు కూడా. కృష్ణ లంకలో జూన్ 8 న కొట్లాటలు జరిగినట్లు విన్నాను. అది వ్యక్తిగతమైన జరిగినటువంటి ఘర్షణ తప్ప, వాటికీ, రాజకీయాలకు, పార్టీకి ఎట్టి సంబంధమూలేదు. అతివాద, మితవాదుల మధ్య కొట్లాటలు జరిగినట్లు చెప్పడం దురుద్దేశంతో - కూడిన అబద్ధాలకల్పన. ఈ కొట్లాటవల్ల ఉభయ వర్గాలమధ్య సంబంధాలు దెబ్బ తిన్నాయన్న మాట వాస్తవం కాదు.

జూన్ 10 వ తేదీ ఉదయం రెండు దస్తాలు కృష్ణలంకలో ఇళ్లు తగలబడడం వాస్తవం. కాని. యిళ్లు తగలబడతాయన్న పుకారు, ప్రజల భయం విషయం నాకు తెలియదు. అక్కడ నెయి ఇళ్లు కాలిపోయిననూట నిజమే. నష్టపడినవారిలో అత్యధిక సంఖ్యాకులు కమ్యూనిస్టుపార్టీని అభిమానించేవారే. ఆ ప్రజను అతివాద మితవాద వర్గాలుగా విడదీయడం సరియైన పనికాదు. వాస్తవమూకాదు. ఇళ్లు కాలిన వెంటనే కృష్ణలంకకు కమ్యూనిస్టుపార్టీ బాధ్యులగా, బాధితులకు సహాయ పడేందుకు వారికి మనో నిబ్బరం కలుగచేయడానికీ, బాధితులకు 'రిలీఫ్ సాకర్యాలు ఏర్పాటు చేయడానికీ వెళ్లాను.

పెజ్జోనిపేటలో అగ్ని ప్రమాదం జరిగిన మాట వాస్తవం. కాని దాని పూర్తి వివరాలు తెలియవు. అక్కడివారిలో ఎక్కువ భాగం కమ్యూనిస్టులే.

"1962 లో మునిసిపల్ ఎన్నికలు కాంగ్రెస్ పక్షాన పోటీ చేసి నమ్మ ఎన్నుకోబడిన మాట వాస్తవం. సువందమ్మ కమ్యూనిస్టు అభ్యర్థికాదు. ఆమె పట్టణ అభివృద్ధి సమితి తరపున పోటీ చేసింది. ఆమె అసలు కమ్యూనిస్టుకాదు. తుది కాసేపు ఆ పార్టీ సానుభూతిపరురాలు కూడ కాదు. ఆ ప్రాంతం మొదటినుంచీ మా శాసనసభ నియోజకవర్గంలోనిదే. నేను పోటీ చేసిన ప్రతి దఫా కాంగ్రెస్‌పై పెద్ద మెజారిటీ వోట్లు కమ్యూనిస్టు అభ్యర్థిగా నాకు వచ్చాయి. అక్కడ నేనంటే వ్యక్తిగతంగాను, కమ్యూనిస్టుపార్టీ యడల చాల అభిమానాలు కలిగి ప్రజలు హెచ్చు సంఖ్యలో ఉన్నారు. అతివాద, మితవాద వర్గాలనే సమస్య లేనే లేదు.

"సువందమ్మ, శ్రీ రాజగోపాలరావు, వెంకటేశ్వరరావుగార్లు అనుచరులనీ, మితవాద వర్గానికి చెందినవనీ చెప్పడం పూర్తిగా అసత్యం.

"గత 25 సం. లుగా విజయవాడ పట్టణ కమ్యూనిస్టుపార్టీలో పని చేస్తున్నాను. అందులో ఎక్కువభాగం పట్టణ కమిటీ కార్యదర్శిగా పార్టీకి నాయకత్వం వహిస్తూ వచ్చాను. గత 25 ఏళ్ళగా నేను, నా సహచరులు ప్రజలలో చేసిన కృషి ఫలితంగానాటాకి కమ్యూనిస్టుపార్టీ శక్తివంతం కొంటూ, నేటికి విజయవాడలో కాంగ్రెస్ కన్నా బలమయినదిగాను, మెజారిటీ పార్టీగాను రూపొందింది. 1962 ఎన్నికలలో విజయవాడ పట్టణంలో రెండు శాసనసభా నియోజక వర్గాలలో మొత్తం కాంగ్రెస్‌కు వచ్చిన వోట్లు 48 వేలు. కమ్యూనిస్టుపార్టీకి వచ్చిన వోటు 52 వేలు. నిస్వార్థంతో కమ్యూనిస్టుపార్టీ ప్రజలకు అండగా నిలబడి సంఘ ప్రయోజనం స్థానిక కాంగ్రెస్ వాయకులకు కన్నెర్రగా తయారయింది. 1946 నుండి ప్రతి శాసనసభ, పార్లమెంటు ఎన్నికలలోనూ నేను కమ్యూనిస్టు అభ్యర్థిగా బరిలో నిలబడినట్లు లేదు. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి అయిన పోతరాజుకుతాను పని చేశానని సూర్యనారాయణ చెప్పడంలో నిజం ఏమీ లేదు.

నా మునిసిపల్ ఎన్నికలలో తాను పని చేశానని సూర్యనారాయణ పని చేశాన్న చెప్పడంలో నిజం ఏదీలేదు మా పార్టీ పుట్టిన తర్వాత కాకెవు సూర్యనారాయణను పరిచయం తెలిసికొన్న సందర్భాలలో, — 32 లో జరిగిన మునిసిపల్ ఎన్నికలలో పట్టణ అభివృద్ధి సమితి అభ్యర్థులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ అభ్యర్థి అయిన శ్రీ నందిరాజు సుబ్బరావు కృష్ణయ్యకు పని చేశాడని తెలిసింది.

కాకెవు సూర్యనారాయణ మునిసిపల్ కాంట్రాక్టరుగా ఎప్పుడూ లేడు. 3 4 ముద్దాయిలతో ఆయనకు వున్న పరిచయం నాకు తెలియదు. సాక్షికి ఎక్కడ బంధువు అవ్వాలో నాకు తెలియదు. సూర్యనారాయణ అచ్చమ్మ కలిసి తిరిగేవారేమో తెలియదు. కాని వారుభయులూ కలిసి మా కోసం ఎన్నడు ప్రచారం చేశారన్నది అబద్ధం.

నేను 1962లో పట్టణ అభివృద్ధి సమితి అభ్యర్థిగా కౌన్సిలుకు ఎన్నికయ్యాను. 1960 ఆగస్టులో ఆ కౌన్సిల్ రద్దు చేయబడింది. అంతకు పూర్వం నేనెప్పుడు కాంట్రాక్ట్ కమిటీ సభ్యుడునికాదు. పనులను కాంట్రాక్టు కమిటీ మాత్రమే ఇస్తుంది. కాంట్రాక్టర్లకే ఆ కమిటీ చెందర్లు ఇస్తుంది. నేను సూర్యనారాయణకు పనులు ఇప్పించానన్నదం అబద్ధం.

కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తకనుం బహిరంగం చేయబడింది. అందుల దౌర్జన్యాలను ప్రేరేపించే బాగాలు ఏమీలేవు. ఆకార్యక్రమంతో ను, పార్టీలోను జరిగిన ఎరిదయ ఏమీయా లేకుండనటి వ్యక్తి దీలలను ముగ్గురు వాటిని గురించి చెప్పనదంతా అబద్ధం.

ధార్మి నీలయోని సిద్ధంలో సూర్యనారాయణ పేరును మొదటి పాలిగా చూశాను. ఆ వ్యక్తిని ఈ కోర్టులో సాక్ష్యం చెప్పనప్పుడే చూశాను

తనను నేను గవర్నరు పేటలో కలిసి కొన్నానని, ముద్దాయి అచ్చమ్మను తీసుకు రమ్మన్నానని కాకెవు సూర్యనారాయణ చెప్పినది అబద్ధం నాతో తనకేలో సంబంధాలున్నాయనడం అబద్ధం

నేను ఇతరులను యువజన సంఘం ఆఫీసు వద్ద ఉన్నానని, అక్కడికి అచ్చమ్మను తాను తీసుకు వచ్చానని, అచ్చమ్మ, నేను కలిసి పార్టీ పనులన్నానని సూర్యనారాయణ చెప్పినది అబద్ధం కృష్ణలంకలో మితవాదులు నిప్పు పెట్టారనిగాని, మితవాదులు మెజారిటీగా ఉన్న పెజ్జోనిపేటలో నిప్పు పెట్టారని అచ్చమ్మతో పాతరాజుగారు చెప్పారని సూర్యనారాయణ చెప్పినది అబద్ధం.

పెజ్జోని పేట జూన్ 12న తగలబడిపోయింది. ఈ మంటలను కాకెవు సూర్యనారాయణ చూశాడో, లేదో నాకు తెలియదు.

"ముద్దాయి అచ్చమ్మను కాలులేని మనిషిగా సబ్‌జైలులో చూచాను. అంతకు ముందు ఆమె ఎలా ఉండేదో నాకు తెలియదు.

"రెండవ సాక్షి బాపనీడు ఏ ప్రాంతంలో ఉండేవాడో నాకు తెలియదు. సన్నపు, తతిమ్మా వారిని యువజన సంఘం ఆఫీసు వద్ద జూన్ 11న చూశానని చెప్పడంలో నిజం ఏమీలేదు. నేనూ అక్కడ ఉన్నాననడం వాస్తవం కాదు.

ఆరవ సాక్షి జాకోబ్ జూన్ 12 ఉదయం తనకు ఎదురుగా నేను, మరో ఇద్దరు పరుగెడుతూ ఉండగా నన్ను చశానని, గుర్తు పట్టానని చెప్పిన దానిలో నిజం లేదు. నేను ఆ ప్రాంతంలో లేను. నేను పైజామా, షర్టు తొడుగుకొని ఉండగా చూశానన్నది అబద్ధం.

8వ సాక్షి పలసాని పూర్ణచంద్రరావు రైల్వే కానింగు వద్ద నన్ను చూశానని చెప్పడం అబద్ధం. నేను రైలుకట్ట ద్వారా వచ్చి తిమ్మిరాజు ప్రక్కనే ఉన్న సైకిళ్లను తీసికొని, మే మిరువురమూ సైకిళ్లపై వెళ్లిపోయామని ఆయన చెప్పినది అబద్ధం.

పార్టీలో గ్రూపులున్నాయని పబ్లిసెక్రటరు రాయన్న చెప్పిన దానిలో నిజం లేదు. మొదటి ముద్దాయి పార్టీ కార్యదర్శి. నేనాయన సహచరుడిని.

"జూన్ 10న కృష్ణలంకలో ఇళ్లు తగలబడ్డాయి. పుకార్లు విషయం తెలియదు. ఆ ఉదయం ఆ ప్రాంత వాసులు తమ సామానులను సర్దుకొని, బయట పెట్టుకొనడం చూశాను. కృష్ణలంకలో ఇళ్లు కాలిపోయిన వెంటనే, కమ్యూనిస్టు పార్టీ బాధ్యులుగా అక్కడికి వెళ్లాం.

నేను సంఘమ్మ కమ్యూనిస్టు కాదు. డాక్టర్ జంధ్యాల దక్షిణామూర్తి పట్టణాభివృద్ధి సమితి అధ్యక్షుడు, నేను కార్యదర్శిని. సువందమ్మ సమితి అభ్యర్థినే కాని ఆమె ఏ పార్టీకి గాని, ఏ వ్యక్తులకు గాని అనుచరులు కాదు.

"20 ఏళ్ళగా నేను కమ్యూనిస్టు పార్టీలో కార్యకర్తగా పని చేస్తున్నాను. 1952 నుంచి మునిసిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికవుతూ ఉన్నాను. విజయవాడలో ముఖ్య కార్మిక సంఘాలలో కార్యకర్తను. మిల్ కార్మిక, లారీ కార్మిక సంఘాలలో పని చేశాను. 1962లో పట్టణ అభివృద్ధి సమితి తరపున 16 మంది, కాంగ్రెస్ పక్షాన 19 మంది, స్వతంత్రుడు ఒకరు— మొత్తం 36 గురు కౌన్సిలుకు ఎన్నికయ్యారు. కౌన్సిల్ ఎన్నికలు, చైర్మన్ ఎన్నిక జరిగిన తర్వాత ఒక నెల రోజుల వ్యవధిలో కౌన్సిల్ ఉపసంఘాల ఎన్నికలు జరిగాయి. ఈ కౌన్సిల్ ఎన్నికలు జరిగిన 62 ఆగస్టు నుంచి 1963 సెప్టెంబరు 20 వరకు నన్నుల అప్పీళ్ల సంఘాన్ని ఏర్పాటు చేయలేదు. ఒక నెలలోగానే జరగవలసిన ఈ కమిటీ ఎన్నికలు శ్రీ జి. ఎస్. రాజు, శ్రీ మరుపిళ్లనిట్టి వర్గాల మధ్య— ఎవరు ఏ కమిటీలో ఉండాలనే అంతరంగిక విషయం— నిర్ధారణ కాక జాప్యం అయింది. ఈ విధంగా ఆలస్యం జరుగుతోందన్న విషయాన్ని కౌన్సిల్‌లోను, బహిరంగంగాను ప్రచారం చేశాను. 63 సెప్టెంబరులో రెండు అప్పీళ్ల కమిటీలుండాలన్న సూచనను బలపరచ వలసినదిగా నందిరాజు శివరామకృష్ణయ్య గారిని ఆర్. మనోహర పగ్గాల తిరుపతి శ్రీ జి. ఎస్. రాజు నన్ను అడిగారు. నేను మొదటి నుంచి చిట్టికి వ్యతిరేకంగా పని చేస్తున్నానని, ఈ విధంగా కౌన్సిల్‌లో చిట్టి పన్నాన్ని దెబ్బతీయ వచ్చునని ఆయన అన్నారు. నేను చిట్టికి వ్యక్తిగతంగా కాక, అసలు కాంగ్రెస్ పార్టీనే ప్రారంభం నుంచీ వ్యతిరేకిస్తూ వస్తున్నానని, అందువల్ల నాకు చిట్టినిసాధించే సమస్య లేదని, కాంగ్రెస్‌లోనే ఉంటూ కాంగ్రెస్ పేరు చెప్పుకుని "మేము, నేను కృష్ణా యువజన సంఘం కనుక వనం కలిసి పని చేస్తాం" అని చెప్పడం రాజకీయాలలో తప్పుడు పద్ధతి అనీ, కులతత్వాన్ని ప్రవేశపెట్టడం లాగదనీ నేను వ్యతిరేకించాను. 63 సెప్టెంబరు 20న ఒక కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

'ముంతా, లారీ కార్మిక సంఘంలో పని చేస్తూ 1961లో లారీ ముంతా కార్మిక సంఘాన్ని రిజిస్టర్ చేయించాను. ఈ సంఘాలు ఏర్పడిన తర్వాత, రేట్లు పెంచడానికీ, పని హక్కులకు సంబంధించి కొన్ని కోర్కెల తెలుపజేశాం. ఈ ఉద్యమానికి విజయవాడ లోని పట్టర్లకు, నారి కొంత మంది యువ నాయకులు వ్యతిరేకంగా పని చేశారు. వీరిలో సాక్ష్యం చెప్పిన చదలవాడ పూర్ణచంద్రరావు ఒకడు. ఉద్యమం పది రోజుల తర్వాత రూపాయకు పాలా వంతున రేటు పెంచడంతో సరిపోయింది.

"విజయవాడలో జి. ఎస్. రాజు, చదలవాడ పూర్ణచంద్రరావు, కాకెవు సూర్యనారాయణ— వీరందరూ నన్ను, అలాగే కార్మిక ఉద్యమానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కమ్యూనిస్టు పార్టీని కార్మిక ఉద్యమాన్ని అణగదొక్కడానికి కుట్రపన్ని పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని నన్ను అనేకులు చెప్పారు.

విజయవాడలో జరిగిన ఈ గృహదహనాల కాండ వేర నకిలోధనాధికారిగా శ్రీ పి. పూర్ణచంద్రరావు రావడం మరింత పోరాటం సాగింది. ఉద్యోగ బాధితుల కన్నా, కమ్యూనిస్టులను, కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచివేయడం తన కర్తవ్యంగా పెట్టుకొని, ఉన్న శ్రీ పూర్ణచంద్రరావు, నాపై కక్ష గల పై వ్యక్తులు ఏకమై ఉన్నంతసేపూ నాపై ఈ చేసిన ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. నేను కమ్యూనిస్టు పార్టీలో చేరి పేద ప్రజల కోసం పని చేస్తున్నాను. ఆ పేదవారి పాకలను అగ్ని పెట్టిన ఈ ఘటనకు బాధ్యుడ నేను చేయలేదని కోర్టువారికి విన్నవించుకుంటున్నాను.".

కమ్యూనిస్టుపార్టీలో సంబంధంలేదు-శివముద్దాయి

అనంతరం మరొక ముద్దాయి శీ. వాగీశ్వరరావు తన వాంగ్మూలంలో ఇలా చెప్పారు : "కాకెవు సూర్యనారాయణ మేము అందరినీ ఎరిగి ఉన్నట్లు చెప్పింది అబద్ధం. మొదటి ముద్దాయి పోతరాజు ఎం. ఎల్. సీ. గా ఎన్నికైనట్లు తెలుసు. ఆయనతో మేము దగ్గరే ఉంటున్నారు. రెండవ ముద్దాయి బావినీడు కాపురం, మునిసిపల్ కౌన్సిలరు. నేనూ టానర్‌పేటలోనే, రెండవ ముద్దాయి ఇంటి పక్కనే ఉంటున్నాను. నా ఇళ్ళ మధ్య దూరం 150 గజాలు కాదు, దాదాపు కొండంత దూరం. నాకు, కమ్యూనిస్టు పార్టీకి సంబంధం లేదు. నేనా పార్టీ సభ్యుడిని కాదు. అతివాద, మితవాద వర్గాల సంగతి నాకు తెలియదు. 5వ ముద్దాయి అచ్చమ్మ సంగతి నాకు తెలియదు. నేను టాస్సింగ్ శక్షన్‌లో వెంట్రిలాక్విస్టుగా పని చేస్తున్నాను. సాక్షి సూర్యనారాయణ మునిసిపల్ ఆఫీసులకు రాగా ఎప్పుడూ చూడలేదు. ఆయనతో ఏ నాడూ మాట్లాడలేదు.

"పేట్నవేట యువజన సంఘం ఆఫీసు ఎక్కడుందో నాకు తెలియదు. నేనెప్పుడూ ఆ ఆఫీసులో ఉన్నట్లు చెప్పినది యదార్థం. నేను ఆ ప్రాంతాలకు ఎప్పుడూ పోలేదు. సాక్షులు బాపినీడు, సుందరరావులు ఎవరో తెలియదు.

"జూన్ 12వ తేదీ ఉదయం నేను పేజ్జోని ప్రాంతానికి వెళ్లలేదు. తాను ఇళ్లు కాలుతున్నాయని కేకలు పెడుతుండగా కేకలు పెడుతున్నందుకు సాక్షి పాచ్చా చన్నయ్య నేను పడగొట్టలేదు. నేను ఆయనను హెచ్చరించి గుర్తు లేదు. అసలు నేక్కడ పరుగెత్తలేదు. చెన్నయ్యచెప్పినదంతా అబద్ధం'

జూన్ 21 సాయంత్రం సర్కిల్ ఇన్‌స్పెక్టరు రమ్మన్నారని నన్ను ఇద్దరు పోలీసులు పి. డబ్ల్యు. రహదారి బంగళాకు తీసుకు వెళ్లారు నాతో పాటు మరో ఇద్దరిని కూడ తీసుకు వెళ్లారు కార్యస్థ సూర్యనారాయణ, చన్నయ్య బాపినీడు, సుందరరావు సాక్షులు ఆ సమయంలో ఆ బంగళాలోనే ఉన్నారు. అప్పుడు వారి పేర్లు తెలియవు. పేర్లు ఈ కర్తలో తెలిసాయి. చన్నయ్యకు నన్ను సి. ఐ. డి ఇన్‌స్పెక్టరు శ్రీ పూర్ణ చంద్రరావు చూపెట్టి తర్వాత నన్ను వెళ్లి పొమ్మన్నారు.

వరం 24వ తేదీ తెల్లవారగట్ల 4—30కు ఇన్‌స్పెక్టరు శ్రీ పూర్ణచంద్రరావు, జక్కా ఉన్న మరో సి ఐ డి ఇన్‌స్పెక్టరు ఇద్దరు కాం స్టేబుల్స్ మా ఇంటికి వచ్చారు నన్ను లేపి, ఇన్‌స్పెక్టరు రమ్మంటాన్నారని చెప్పారు బయటకి వచ్చాక నన్ను జీపెక్కమని అడిగారు. ఆటన ఇళ్ల వారి తెలుసుకున్నారు అక్కడికి నన్ను తీసుకు వెళ్లారు ఆయనను కూడ లేపి, నా ఇద్దరినీ జీపులో ఎక్కించుకున్నారు 2వ నెంబరు పోలీసుస్టేషను వెనుక కానిస్టేబుళ్ళ ఇద్దరూ దిగిపోవారు శ్రీ పూర్ణచంద్రరావు, మరో ఇన్‌స్పెక్టరు సమ్మల్ని మునిసిపల్ రహదారి బంగళాకు తీసుకు వచ్చారు మేము ఎన్నెవరికి సాక్షులు చన్నయ్య, బాపినీడు, సుందరావు, సూర్యనారాయణ అక్కడే ఉన్నారు. అప్పుడు అచ్చమ్మ కూడా అక్కడే ఉంది కానీ ఆమె పేరు ఆ రోజుకు తెలియదు. ఆ రోజు సాయంత్రం 3 గంటల వరకూ మమ్మల్ని బంగళాలోనే ఉంచారు. అంతకు పూర్వం పాచ్చా చన్నయ్యను నా పక్కనే కూర్చోబెట్టారు. చన్నయ్యను ప్రక్క పిలిచి పూర్ణచంద్రరావుగారు 'దో' చెప్పారు, అప్పుడాయన నా పేరు నోట్ ఉంచుకోలేమో అనుకుంటాను. మళ్లీ వచ్చి చన్నయ్య నా పక్కనే కూర్చున్నాడు. అప్పుడు మిరాకిరు గొవిలచారి అనే పోలీసు ఉద్యోగి నా పేరు, వివరాలు అడిగి రాసుకున్నారు. నా ఒంటిమీది మచ్చల కూడ ఆయన వ్రాసికొన్నారు. 3½ కొట్టుకు తీసుకువెళ్లి, నన్ను, ఐజాక్, అచ్చమ్మలను మేజిస్ట్రేట్ గారి ఎదుట హాజరు పరిచారు. వారు మమ్మల్ని రిమాండు చేశారు. మరునాడు బిడింటిఫికేషన్ పార్సులో చన్నయ్య నన్ను గుర్తించాడు."

4వ ముద్దాయి ఐజాక్ తన స్టేట్‌మెంట్‌లో ఇలా చెప్పాడు : కాకెవు సూర్యనారాయణ తెలియదు. జూన్ 21న ఆయనను సి. డబ్ల్యు. టాపెల్రీ బంగళాలో చూశాను కాకెవు సూర్యనారాయణను చి తిప్పల్లి సుందరరావును, పాచ్చా చన్నయ్యలను సి. ఐ. డి ఇన్‌స్పెక్టరు శ్రీ పి. పూర్ణచంద్రరావు ఒగ్గర పెట్టుకొని, వారికి నన్ను బంగళాలో చూపించారు.

24వ తేదీన తెల్లవారగట్ల సుమారు 5 గంటలకు ముద్దాయి వాగీశ్వరరావును వెంట బెట్టుకొని సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరు జక్కాగారు ఉన్న మరో సి. ఐ. డి., ఇద్దరు కాన్ స్టేబుల్స్ వచ్చి, నన్ను మునిసిపల్ టూవెల్స్ బంగళాకు తీసుకు వెళ్లారు. ఆ బంగళాలో మా ఇద్దరినీ పెట్టి, పెనాక్కులు ముగ్గురికీ మరల చూపించారు. ఈ రెండు సార్యాయాలు, ఈ కోర్టులోను తప్ప కాకెవు సూర్యనారాయణను ఆతకు వారంద ఎప్పుడూ చూడలేదు. ఆయన కమ్యూనిస్టు పార్టీ అభిమానో, కాదో నాకు తెలియదు. పోతరాజుగారు ఎం. ఎల్. ఏ.గా నాకు తెలుసు.

రెండవ ముద్దాయి రామచంద్రరాజు కార్పొరరని తెలుసు. ఆయన ఎన్నికై నది 4వ వార్డు కాదు 5వ వార్డు. నేనూ టానర్‌పేటలోనే ఉంటాన్నాను. నాకు, కమ్యూనిస్టు పార్టీకి సంబంధం లేదు. 5 ముద్దాయి అచ్చమ్మ కాపురం ఎక్కడో నాకు తెలియదు. ఆమె కమ్యూనిస్టు అభిమాని, కాదో తెలియదు. ఛార్జ్ షీటులో మొదటిసారిగా ఆమె పేరు చూశాను. అంతకు పూర్వం ఆమె తెలియదు.

నేను ఫిట్టర్‌గా మునిసిపాలిటీలో పని చేశాను. నేను ప్రతి రోజూ ఆఫీసుకు వెళ్లవలసిన పని లేదు. నాకు సూర్యనారాయణతో పరిచయం సంగతి అబద్ధం

'నేను యువజన సంఘం ఆఫీసుకు వెళ్లలేదు నేను అక్కడ ఉన్నానని చెప్పడం అబద్ధం."

జక్కాగారి విషయాలను 5వ సాక్షి చెప్పిన విషయం లనే 4వ సాక్షి కూడా చెప్పాడు.

నాగాలాండులో శాంతిస్థాపన 23 న మంతనాలు

కోహిమా, సెప్టెంబరు 22 : నాగాతీవ్రవాదం బాగా తగ్గిపోయిన కారణంచేత నాగాలాండ్ ప్రారంభం కానున్న శాంతిమంతనాలు ప్రారంభం కావలసిన అవసరం లేదు. ఇప్పుడు ఇవి 23 న ప్రారంభం అవుతాయి.

ఈ సంతనాలు 23 ఉదయం 10 గంటలకు మొదలవుతాయి. భారత ప్రభుత్వం ప్రతినిధులు, నాగా ప్రతినాయకులు ఈ మంతనాలలో పాల్గొంటారు.

నిన్న రోజంతా ఇక్కడ వర్షం ధారాపాతంగా పడుతూనేవుంది. మంచుగూడా దట్టంగా పట్టింది.

భారత విదేశాంగ కార్యదర్శి శ్రీ గుణదేవియ, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ వారిపోలు ఇక్కడకు చేరుకున్నారు.

చెడ్డాలో జరిగే ఈ మంతనాలలో పాల్గొనే భారత ప్రతినిధిని ఎలా ఇంకా పూర్తిగా ఖరారుకాలేదని తెలుస్తున్నది,

నాగా నాయకులు, ఔత్సాహ ప్రతినిధులు, రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. విమానాశ్రయంపద్ద చేరిన పెద్ద జనసమూహం జయజయధ్వానాలు చేశారు.

అధ్యక్షుడు డీ వెలరా, యిటీలల జబ్బుపడి ఖర్చుండుపల్ల, రాష్ట్రపతికి స్వాగతం చెప్పటానికి స్వయంగా విమానాశ్రయానికి రాలేకపోయారు.

పైనిక వందనాన్ని స్వీకరించిన పిమ్మట, డా. రాధాకృష్ణన్, అధ్యక్షభవనానికి పోయారు. అదున అక్కడ మూడురోజులుంటారు. తన ప్రసాదానికి వచ్చిన రాష్ట్రపతికి, అధ్యక్షుడు డీవెలరా స్వాగతంచెప్పి సంభాషణకు ఉపక్రమించారు. లండన్‌లోను ఐర్లాండ్‌లోను భారత హైకమీషనరుగా ఉన్నప్పుడు

ప్రజల ఇబ్బందుల విచారణలో దక్షత

పోలీసు క్రీడోత్సవ విజేతలకు బహుమతి ప్రదానం చేస్తూ ముఖ్యమంత్రి ఉద్బోధ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెం 20: "సామాన్య ప్రజల కష్టసుఖాల విషయంలో వారి ఇబ్బందులను విచారించడంలో, మీరు చూపేదీక్షత, చాకచక్యం, సామర్థ్యంపైనే సామాన్యప్రజ ఆదరాభిమానాలను చూరగొనడం పైనే సంక్షేమరాజ్యం ఆధారపడివున్నది. మీవిధ్యుక్త ధర్మ నిర్వహణలోను, క్రీడలలోను, అన్ని రాష్ట్రాలకు మించి తెచ్చిన కీర్తి ప్రతిష్ఠలకు మిమ్ము ల ప్రశంసిస్తున్నాను. శాంతి భద్రతల స్థాపన, సామాన్య ప్రజల, ఇబ్బందులు నివారణలోను, మీరు ఇతోధిక శ్రద్ధను చూపించి. మీరు గడించిన కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప జేసుకోవాలని కోరుతున్నాను." అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విన్నపాయింత్రం ఆంధ్ర ప్రదేశ్ పోలీసు సప్తమ వార్షిక క్రీడోత్సవాలలో విజేతలకు బహుమతులిస్తూ వుద్బోధించారు. పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ కె. కె, నంబియారు ముఖ్యమంత్రికి స్వాగతమిస్తూ అఖిలభారత పోలీసు సమ్మేళనాలలో గత ఏడాది ఆంధ్ర పోలీసులు ఆదేశ పతకాలు, అహుమతులు సంపాదించారని, అంతటితో వారు తృప్తిచెందక తమకర్తవ్య నిర్వహణలో ఇతోధికశ్రద్ధ చూపిస్తున్నారని, ప్రమాణాలు పెంచుకుని యత్నిస్తున్నారని చెప్పారు. అ. భా. సమ్మేళనానికి వెళ్లేవారికి ఇక్కడి శిక్షణ ఇవ్వబడుతోందని అన్నారు.

ముఖ్యమంత్రి విధుల నిర్వహణలోను, తుపాకి కాల్పులలోను, బహుమతుల పొందిన వారి నభినందిస్తూ, ఇలా చెప్పారు.

'మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞుడను. మీ సామర్థ్యం ప్రమాణాలు వృద్ధి చేసుకొనుటకు మీరు ఏటా సమ్మేళనాలు చేసుకుంటున్నారని విని సంతోషిస్తున్నాను. ఏడేండ్లుగా ప్రారంభమయిన ఈ ఉత్సవాలలో మీ ప్రమాణాలు క్రమానుగతంగా వృద్ధి పొందుతున్న వన్నవార్త సంతోషకరం. ఇంతవరకు మీరు మన రాష్ట్రానికి తెచ్చిన కీర్తిప్రతిష్ఠలకు ధన్యవాదాలు. ఈ నవంబరులోజరిగే అ. భా. పోటీలలో క్రిందపేడుకుంటె హెచ్చు కీర్తిప్రతిష్ఠలను ఆర్జించగలరని భావిస్తున్నాను. మీ అభివృద్ధి సర్వతోముఖంగా విలసిల్లాలి. ప్రజల విశ్వాసాన్ని మీరు చూరగొనాలి. వారి ఇబ్బందులను వెంటనే విచారించాలి. వారి కష్టనివారణకు తోడ్పడాలి. సామాన్యుడికికూడా రక్షణ సులభంగా లభించాలి. ఎవరు అర్థించినా శరణు అన్నా మీరు సక్రమంగా వారిని ఆదరిరని న్యాయం కలుగజేయాలి. శాంతిభద్రతలు సక్రమంగా కాపాడాలి. ఇందులో మీ బాధ్యత అపారమైనది. న్యాయంగా మీ విధ్యుక్తధర్మముల నిర్వహించుటలో మీరు స్థిరమయిన ప్రతిష్ఠను సంపాదించగలరని ఆశిస్తున్నాను."

సమావేశానికి ప్రధానకార్యదర్శి శ్రీ కె. ఎస్. అనంతరామన్ పోలీసుశాఖ కార్యదర్శి శ్రీ అయ్యంగారు అడిషనల్ డి.జి.పి. శ్రీ శివకుమార్‌లాల్ ప్రభృతులు పాల్గొనియారు.

పోలీసు బ్యాండువాయిద్యం జరిగింది. అల్పాహారవిందు పిదప జాతీయగీతాలాపనతో సభ ముగిసింది.

చెఱకు పొలాల్లో కాయగూరలు

ఉత్పత్తి చేయవచ్చునని నిపుణుల అభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : దక్కన్ పీఠభూమిలోని చెరకు పొలాల్లో పంటకు, పంటకు మధ్య ఉండే ఖాళీ వ్యవధిలో తొందరగా పండే కూరగాయలు, కాయ ధాన్యాలు తాలుకు కొన్ని రకాలను పండించవచ్చునని ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ క్షేత్ర నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

బఠాణీలు, చిక్కుళ్ళు, ఉల్లి, వెల్లుల్లి, రాడిష్ ముమ్మగు కాయగూరలను ఈ పొలాల్లో బాగా పండించవచ్చునని నిపుణులు భావిస్తున్నారు.

ఈ విధంగా కాయగూరలను పండిస్తే రైతులకు ఆదాయం పెరగటమే కాకుండా కూరగాయల ఉత్పత్తి కూడా పెరుగుతుందని వారు సూచించారు.

ఆంధ్ర, నుద్రాసు, మైసూరు మూడు రాష్ట్రాలలోనే చెరకు పండింపబడుతున్న మొత్తం ప్రాంతం దాదాపు 4.50 లక్షల ఎకరాలు. ఈ ప్రాంతంలో ఈ విధంగా కూరగాయలను పండిస్తే రు. 13½ కోట్లకు పైగా ఫలసాయం లభించగలదని భావిస్తున్నారు.

జిల్లాపరిషత్ అధ్యక్ష ఉపాధ్యక్షులకు సన్మానం

అనంతపురం, సెప్ట. 18: అనంతపురం జిల్లా పరిషత్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ తరిమెల రామచంద్రారెడ్డికి, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ జి. నాగభూషణంకు గత శని వారంనాడు పరిషత్ ఉద్యగుల సంఘము, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంఘాలవారు సన్మానము జరిపారు. వారికి స్వాగతపత్రములు లొసంగబడినవి. శ్రీ హెచ్. ఎస్.వి. రమణ, శ్రీ టి.భీమసేనరావుగార్లు ప్రసంగించారు.

ఈ సందర్భంగానే, ఇటీవల వరకు జిల్లా పరిషత్ అధ్యక్షులుగా పని చేసిన శ్రీ జె.సి. నాగిరెడ్డికి, ఉపాధ్యక్షులుగా పని చేసిన శ్రీ ఎల్. విన్నగిరెడ్డిగార్లకు వీడ్కోలు చెప్పడమైనది. వీరికి సన్మానపత్రములు సమర్పించబడినవి. సభకు శ్రీ ఎ. చిదంబరరెడ్డి అధ్యక్షత వహించారు. అల్పాహార విందు జరిగినది. శ్రీ దాస్ వందన అభివర్ణన చేశారు.

కరువుభత్యం హెచ్చింపు

రాష్ట్ర విద్యుచ్ఛక్తి కార్మికుల విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 21 : ఎన్. జి. ఓ. లకు పెంచిన కరువుభత్యమును, ప్రభుత్వము ప్రకటించినవిధంగా ఈ నెల నుండిగాక గత ఏప్రిల్ 1 వ తేదీనుండి విద్యుచ్ఛక్తి కార్మికులకు వర్తింపచేయాలని—ఆంధ్ర రాష్ట్రీయ విద్యుచ్ఛక్తి కార్మికుల యూనియన్ కోరింది.

రెండురోజులుగా జరిగిన పై యూనియన్ వార్షిక సర్వసభ్య సమావేశము విన్న ముగిసింది:

ఎన్. జి. ఓ. ల విషయంలో కొత్త వేతనపు స్కేళ్లను రూపొందించేందుకు, పరిహారపు భత్యమును మంజూరుచేయుటకు అనుసరించిన సూత్రాలను కార్మికులందరి విషయంలోను వర్తింపజేయాలని సమావేశము కోరింది. సీలేరు జలవిద్యుత్ ప్రాజెక్టులో చిర్నీతపనిని చేస్తున్న కార్మికులకు, ప్రధాన ఇంజనీరు (భవనాలు) క్రింద పనిచేసే విద్యుచ్ఛక్తి కార్మికులకు వేతనము. కరువుభత్యాల పునర్నిర్ణయాన్ని వర్తింపజేయాలనీ, దినకూలీలను, నిర్మితపనిచేసే (వర్కు ఛార్జ్డ్) కూలీలను భాయపరిచేందుకు వారి సర్వీసుకాలాన్ని 5 ఎండ్లనుండి 3 ఏండ్లకు తగ్గించాలని కూడా సమావేశము కోరింది.

1956 కంపెనీల చట్టం సవరణ

లోక్‌సభలో బిల్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21 : 1956 కంపెనీ చట్టాన్ని మరికొంతగా సవరించడాన్ని నాంధ్రిస్తూ అర్థికశాఖ సహాయమంత్రి శ్రీ బలిరామ్ భగత్ నేడు లోక్‌సభలో ఒక బిల్లును ప్రతిపాదించారు.

వివియన్‌బాస్ కమిషన్ సిఫార్సులను అమలు జరపడానికి ఈ బిల్లు ఉద్దేశించబడుతున్నది.

దప్తరీ-శాస్త్రి సంఘం సిఫార్సులను అమలుజరపడాన్నిగూడా ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.



రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ సెప్టెంబరు 11 వ తేదీన మాస్కోను చేరుకున్నారు. వినూకోవో విలూనాశ్రయంనుండి క్రెమ్లిన్‌కు కారులో వెళ్తూ త్రోవలో దారి కిరువక్కలా నిలబడిన మాస్కోవాసుల అభివందనలను అందుకుంటున్న శ్రీ అనాస్టస్ మికోయాన్, శ్రీ రాధాకృష్ణన్, శ్రీ కృశ్చేవ్‌లను చిత్రంలో చూడవచ్చు.

భూములులేని సేద్యపు కూలీలకు నివేశనాలు

4వ ప్రణాళికాకాలంలో 25 లక్షలు పంచిపెట్టాలని హరిజన సంక్షేమమండలి సలహా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21 : భూములులేని వ్యవసాయ కూలీలకు నాల్గవ ప్రణాళికాకాలంలో 25 లక్షల నివేశన స్థలాలు సమకూర్చటాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని కేంద్ర హరిజన సంక్షేమ సలహామండలి సూచించింది. ఇందుకు మింజుమలె 20 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా.

నివేశన స్థలాలు కలిగి ఉండటం కూలీలు ఎక్కువ వరుమానం వచ్చేపనులు సంపాదించేందుకు తోడ్పడుతుందని మండలి సభ్యులు అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వాధీనంలోవుండే బంజరు భూములనూ, సాగుబడి భూములనూ సాగుబడికై ఈ కూలీలకు ఇవ్వాలని కూడా ఈ మండలి సిఫార్సు చేసింది. మండలి చేసిన పరికొన్ని సిఫార్సులు : లేబరు కాంట్రాక్టు సొసైటీలకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహమివ్వాలి. వీటిలో సభ్యులు చాలామంది హరిజనులే అయినప్పుడు ఈ సొసైటీల ఏర్పాటు, నిర్వహణలకు సర్వవిధాల సహాయం చేయాలి.

చేరీలలో నివసించేవారిని వెళ్లగొట్టేటప్పుడు కాఠిన్యం కూడదు. ఆ యా జనం పనులు చేసుకొనే ప్రదేశాలకు సమీపంలో వేరే స్థలాలు చూపించి తర్వాతనే చేరీలనుంచి వెళ్లగొట్టాలి.

షెడ్యూల్డు కులాలకు వ్యాజ్యాలు వగైరా నడుపుకొనేందుకు ప్రభుత్వ సహాయం లభిస్తుందనే విషయాన్ని అందరికీ తెలుసేటట్లు బాగా ప్రచారం చేయాలి. ప్రత్యేక వైపరీత్యాలు సంభవించినప్పుడు షెడ్యూల్డు కులాలకు, తెగలకు పునరావాసాది సౌకర్యాలు చేసేందుకు వేరే ఒక ఏర్పాటు జరగాలి.

హరిజనులకు విద్యా సదుపాయాలను అధికంచేసే సందర్భంలో విద్యార్థుల వేతనాలను పెంచటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు మండలికి తెలుపబడింది. హరిజన బాలలకు బడిదుస్తులను ఉచితంగా లభించేచేయాలని లోగడ చేసిన సిఫార్సును అచరణలో పెట్టవలెనని మండలి రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

షెడ్యూల్డు కులాలవారికి వ్యవసాయపు పనులకుగాను అడునులో గ్రాంట్లు ఇవ్వాలని కూడా మండలి సిఫార్సు చేసింది.

అస్పృశ్యతా నిషేధ చట్టాన్ని ఉల్లంఘించేవారికి మరింత తీవ్ర శిక్షలు విధించే విషయం కూడా ప్రభుత్వాలోచనలో ఉన్నట్లు మండలికి తెలుపబడింది. అస్పృశ్యతా నివారణ అనేది ఎంతవరకూ జరిగిందో 'మదింపు' చేసేందుకు అఖిల భారత స్థాయిలో ఒక సంస్థాన్ని వేయాలనీ, హరిజనోద్ధరణకు వేసిన వివిధ పథకాల ప్రభావాన్ని కూడా ఈ సంస్థం చేత పరిశీలింపచేయాలనీ మండలి భావించింది.

బొలీవియాలో కుట్ర విఫలం

దేశంలో "ముట్టడి" పరిస్థితి అమలు

లాపాజ్ (బొలీవియా), సెప్టెంబరు 20 : బొలీవియా ప్రభుత్వాన్ని పడగొడదామని ప్రారంభమైన కుట్ర విఫలమైంది. దేశం అంతటా "ముట్టడి" పరిస్థితి ప్రకటించబడింది.

మాజీ అధ్యక్షుడు శ్రీ హెర్నాన్ సైజెస్ జావాజో, ఇంకో ఇద్దరు ప్రతిపక్ష నాయకులు ఈ సందర్భంలో అరెస్టు చేయబడినారు.

ఈ కుట్రను బొలీవియా సెక్యూరిటీ బలాలు తెలుసుకున్నట్లు, విఫలపరచినట్లు బొలీవియా హోం శాఖవారు ప్రకటించారు. న్యాయసిద్ధమైన ప్రభుత్వాన్ని పడగొట్టి దాని స్థానే "జంటా"ను అధికారంలోకి తీసుకురావాలని ఈ కుట్రబారులు ప్రయత్నం చేశారని ఈ ప్రకటన అరోపిస్తున్నది.

అమెరికాకు చేరుతున్న వార్తలనుబట్టి బొలీవియా రాజధాని ప్రశాంతంగా వున్నట్లు తెలుస్తున్నది.

దేశం అంతటా కర్ఫ్యూ విధింపబడినట్లు గూడా వాషింగ్టన్‌కు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ముగ్గురు కార్మికుల మరణం: ఇద్దరికిగాయాలు

షిల్లాంగ్, సెప్టెం 20: బారాపాణి జలవిద్యుత్ కేంద్రంవద్ద ముగ్గురు కార్మికులు మరణించినట్లు, ఇద్దరు గాయపడినట్లు, ఈ సంఘటన మొన్న శుక్రవారం జరిగినట్లు ఇక్కడకు చేరినవార్తవల్ల తెలుస్తున్నది.

ఈ కేంద్రం తాలూకు "టన్నెల్" లో ఈ సంఘటన జరిగింది. ఇది ఇప్పుడు నిర్మాణంలో వుంది.

పోలీసు దర్యాప్తు జరుగుతోంది.

తూర్పుజర్మన్ ప్రధాని మృతి

తూర్పుబెర్లిన్, సెప్టెంబర్ 21 : తూర్పుజర్మనీ ప్రధాని శ్రీ ఆటోగ్రోటేవోహల్ మరణించారు. ఈయనకు 70 ఏళ్లు వున్నాయి. కొన్ని సంవత్సరాలనుంచి అనారోగ్యంగా వున్నారు.

చేనేత పారిశ్రామికులకు నిరుద్యోగ ప్రమాదం

అశోక్ మెహతా సంఘ సిఫార్సులపై రాష్ట్రచేనేత నాయకుల విమర్శ

("ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 21 : నూలు, మాయిపట్టు, రెండు రకాలవస్త్రాల ఉత్పత్తికి మరో లక్ష మర మగ్గాలను రు 108 కోట్ల ఖర్చుతో నెలకొల్పితే చతుర్థ ప్రణాళిక కాలపు అదనపు అవసరాలు తీరగలవని అశోక్ మెహతా సంఘంచేసిన సిఫార్సుకు చేనేత నాయకులు నిరసన ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ చేనేత పారిశ్రామికుల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య, ఆంధ్ర ఎక్స్ చేనేత పారిశ్రామికుల సహకార సంఘం అధ్యక్షులు శ్రీ ఆర్. జనార్దనరావు, ఆంధ్రసహకార నూలుమిల్లు ఛైయిర్మన్ శ్రీ ఐ. వీరభద్రరావు, ఒకసంయుక్త ప్రకటనలో ఇలా పేర్కొన్నారు.

"చేనేత పరిశ్రమపై రెండుకోట్లమంది జీవిస్తున్నారు. కనుక వారి శ్రేయస్సు దృష్ట్యా అన్ని మరమగ్గాలను వస్త్రాల మిల్లులతో సమంగా చూడాలి. అదనంగా మరమగ్గాలను ప్రవేశపెట్టరాదు."

"ఏకేంద్రీకృత రంగం అనేపేరుతో మరమగ్గాలను, చేమగ్గాలను జోడించడం దురదృష్టకరం. ఇది చేనేతవారికి నష్టదాయకం, ఎందుకంటే ఈ వికేంద్రీకృత రంగంలో భిన్న వరస్పర విరుద్ధ శక్తులున్నాయి. వీటిమధ్య పోటీవున్నది. పైగా చేమగ్గాల కిచ్చే సౌకర్యాలను అవరణలో మరమగ్గాలే పొందుతున్నాయి."

"అశోక్‌మెహతా సంఘం దేశావసరాలకు, ఎగుమతికి, కలిపి మొత్తం 11200 మిలియన్ల గజాల వస్త్రం కావాలని అంచనా వేసింది. మరమగ్గాల స్థానే ఆటోమెటిక్ మగ్గాలను ప్రవేశపెట్టాలని, నూలు కృత్రిమ పట్టువస్త్రాల తయారీకి మరో లక్ష మరమగ్గాలను కాంపోజిట్, స్పిన్నింగు, మిల్లులలో అమర్చాలని సూచించింది. ఇలదుకు అనుమతి లభించింది."

"మిల్లులలోగల రెండులక్షల మరమగ్గాలు ఏడాదికి సగటున 500 కోట్ల గజాల వస్త్రాన్ని ఉత్పత్తి చేస్తున్నాయి. ఇవిగాక ఇతరత్రాగల మరమగ్గాలుకూ ఇదేవిధంగా ఉత్పత్తి చేయగలవు."

"దేశంలో బాగా వినియోగిస్తున్న చేమగ్గాల సంఖ్య 30 లక్షలు దాటివున్నది. ఇందులో నాలుగైదు లక్షలు వరుస తప్పకుండా పనిచేస్తున్నాయి. ఇవి స్వంత అవసరాలు గనుక వీటి వుత్పత్తిని లెక్కలోకి తీసుకోరాదని ప్రభుత్వం భావిస్తే 25 లక్షల మగ్గాలు ఇంకా వుండనే వున్నాయి. వీటిశక్తిని గమనించి మిల్లుల ఉత్పత్తికోటాలను, మిల్లుల బయట గల మరమగ్గాల కోటాలను, చేమగ్గాల కోటాలను నిర్ణయించాలి."

"ఏడాదిలో 300 రోజులు ఒక చేమగ్గం పనిచేసే 2 వేల గజాలుతయారవుతుంది. ఈ విధంగా 25 లక్షల మగ్గాలు పనిచేస్తూ పోతే ఏడాదికి 500 కోట్ల గజాల ఉత్పత్తి సాధ్యమే. కాని. నిజానికి 120 కోట్ల గజాలు మాత్రమే చేనేతకు కేటాయించబడింది, ఎందుకంటే మిల్లులలోని మరమగ్గాలు, బయటవున్న ఇరమగ్గాలు కలిపి వేయికోట్ల గజాల బట్టను తయారు చేస్తాయి. ఈవిధంగా చూస్తే భారతప్రభుత్వము, ప్రణాళికా సంఘము, కూడానాలుగింట మూడువంతుల చేనేతవారికి నిరుద్యోగం కల్పిస్తున్నాయి. వీరి సంఖ్య 150 లక్షలు."

"ప్రధానమంత్రి ఈ విషయాన్ని శ్రద్ధగాను, సానుభూతితోను, పరిశీలించాలి, చేనేత పారిశ్రామికులు కోరేది జీతము, అదనపు బత్తెము, వగైరాలుకాదు. వారికి నిరంతరం ఉపాధి కల్పించబడాలి. వారి వస్త్రాలకు న్యాయమయిన ధర రావాలి. ఇందుకుగాను చీరెలు, ధోవతులు, చేనేతకే ప్రత్యేకించాలి."

వృక్ష రక్షణ కార్యకలాపాల వ్యాప్తి

నాల్గవప్రణాళిక ఏథకాలు సాలుచివరికి తయారవుతాయట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21 : నాల్గవ ప్రణాళికా కాలంలో వృక్ష రక్షణ కార్యకలాపాలను దేశంలో సాగుక్రిందవున్న ప్రాంతమంతటికీ విస్తరింపచేయటానికి ఉద్దేశించారని, ఆ సంబంధమైన పథకాలు ఈ సంవత్సరాంతానికి తయారవుతాయనీకేంద్రవ్యవసాయ మంత్రి సి. సుబ్రహ్మణ్యం నిన్నవెల్లడించారు.

వృక్ష రక్షణ ప్రభుత్వం వ్యవసాయోత్పత్తి పెరుగుదలపై ప్రబలంగా దృష్టిసారించి వుండటం కాబట్టి దీనికి పెద్ద ఎత్తున పూనుకోవటం అవసరమని శ్రీ సుబ్రహ్మణ్యం వ్యవసాయ విషయాలవేత్తల బృందం సమావేశంలో తెలియజేశారు.

తిరుపతి దేవాలయంలో భక్తి, పవిత్రతల కొఱత

మంత్రి శ్రీ ఆలపాటి ఒప్పుకోలు: పోలీసులు లంచాలు తీసుకోవడాన్ని అరికట్టేందుకు చర్యలు

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, సెప్టెంబరు 21: తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్ర, భక్తివాతావరణము కొఱవడినదని ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేడు ఇక్కడ చెప్పారు.

పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్ర, భక్తి వాతావరణముండేట్లు చూచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని కూడా మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య చెప్పారు. దేవాలయం ఆవరణలోపలే పోలీసులు లంచాలు తీసుకుంటుండటము తాను చూచానని ఒక విలేఖరి చెప్పగా, మంత్రికూడా విలేఖరి చెప్పిన దాని నంగీకరిస్తూ అలాంటి ఫిర్యాదులు యీవరకే తమ చెవిన పడ్డాయనీ, యీ చెడుగును అరికట్టాలని అన్నారు.

తిరుపతి తిరుమలదేవస్థానం బోర్డులో మైసూరురాష్ట్ర ముజ్రాయ్ (దేవస్థానాలకు సంబంధించిన) శాఖకు యింకా ఎందుకు ప్రాతినిధ్యము కల్పించబడలేదని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, అలా ప్రాతినిధ్యంకావాలని — ముద్రాసు — ఆదితర రాష్ట్రాలు కోరుతాయని మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అన్నారు. దేశమంతటినుండి తిరుమలకు భక్తులు వస్తున్నప్పుడు, అజ్మాయిషీ (కంట్రోలింగ్) హక్కును ఆంధ్రప్రదేశే కల్పిస్తూంటూ, దేవస్థానం బోర్డులో ఇతరరాష్ట్రాలకు ఎందుకు ప్రాతినిధ్యము యివ్వకూడదు? అని మరొక విలేఖరి అడుగగా యీ విషయాన్ని పరిశీలిస్తామని మంత్రి చెప్పారు.

తిరుపతిలోని 4 కళాశాలలో కొంత శాతం సీట్లను ఆంధ్రప్రదేశ్‌కు సన్నిహితంగావున్న మైసూరురాష్ట్రం విద్యార్థులకు కేటాయించాలన్నసూచనకు మంత్రి అంగీకరించారు.

మైసూరురాష్ట్రంలో బేలూరులోను, హాలెబీడులోను వున్నటువంటి చరిత్రాత్మకమైన దేవాలయములపై ద్వంద్వాధిపత్యము భారత ప్రభుత్వ అర్వశాఖ, రాష్ట్ర ముజ్రాయ్‌శాఖల అజ్మాయిషీ పోవాలనీ, చరిత్రాత్మకమైన దేవాలయములను చక్కగా పరిరక్షించి వాటిని అభివృద్ధి పరచేందుకు యిది అవసరమనీ బేలూరు దేవాలయానికి పట్టినగలే ఆంధ్రప్రదేశ్‌లో వరంగల్‌లోని రామప్ప దేవాలయానికీ పట్టిందనీ మంత్రి శ్రీ వెంకట్రామయ్య అన్నారు. బేలూరులాంటి గొప్ప యాత్రాస్థలాలకు సరైన రవాణా సౌకర్యాలు కల్పించాలని మంత్రిగారు సూచించారు.

పత్రికా విలేఖరుల సమావేశానికి శ్రీ అన్నారావుకూడా హాజరైనారు. శ్రీ అన్నారావు ప్రస్తుతము మైసూరుప్రభుత్వ ముజ్రాయ్ శాఖ సంపాదారు.

ప్రపంచ యువజన సదస్సులో రభస

సరిహద్దువివాదంపైచైనాభారత్ ప్రతినిధులమధ్య తీవ్రవాగ్వాదం

మాస్కో, సెప్టెంబరు 21 : నిన్న ఇక్కడ సమావేశమైన ప్రపంచ యువజన సదస్సులో వాగ్వాదం జరిగింది. శ్రీ కృశ్చేవ్, పెకింగ్‌పై విరుచుకుపడ్డారని చెప్పి ఒక చైనా ప్రతినిధి అడునను దుయ్యబట్టారు.

తనను ప్రసంగించనీయాలని ఈ చైనా ప్రతినిధి లియాంగ్ కింగ్ పట్టుపట్టుటంతో అల్లరి ప్రారంభమైంది. లనభలోనుంచి 'బూ' 'బూ' అని కేకలు, వప్పట్లు, ఏల్లికూతలు, ఈలలు ఒకటే రణగొణ ధ్వనిగా వస్తూ ఉండగా ఇతర వక్తలు కొందరు ప్రసంగించటానికి ప్రయత్నం చేశారు.

కొంతసేపైన తరువాత చైనా ప్రతినిధి శ్రీ లియాంగ్ పెద్దగా అధిక్షేపణచేస్తూ, ఈ 19న క్రెమ్లిన్‌వద్ద పదస్సులకు ఏర్పాటు చేయబడిన విందు, చైనా మీద దుమ్మెత్తి పోయటానికి ఉపయోగించబడ్డదని అనటం వినిపించింది.

చైనాను మనసులో పెట్టుకొని 'కలలగనే కమ్యూనిస్టులన్న శ్రీ కృశ్చేవ్ విమర్శకు చైనా ప్రతినిధి అభ్యంతరం చెప్పినట్లు కనిపించింది. చైనా ప్రతినిధి, శ్రీ కృశ్చేవ్ పేరెత్తకుండా 'చైనా వ్యతిరేక విమర్శలు చేయబడ్డాయనీ, విందును గూడా చైనాను తెగనాడటానికి ఉపయోగించటం అసహ్యంగా ఉన్నదనీ అన్నారు. అయిదు రోజులుగా జరుగుతున్న ఈ సదస్సులో నిన్న మరో ముగ్గురు ప్రతినిధులు ఏకకాలంలో ప్రసంగించటానికి యత్నించటంతో మరికొంత గలభా జరిగింది.

కొంతసేపు తర్జన భర్జనలు జరిగిన మీదట, శాంతి నెలకొన్నది. అప్పుడు వీరిలో ఒకరైన సింహళ ప్రతినిధి ఒక నివేదిక సమర్పించారు.

భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ స్వరణ్‌సింగ్ ఆజాద్ ప్రసంగించిన వెంటనే చైనా ప్రతినిధి వేదికవద్దకు ఉరికాడు. శ్రీ ఆజాద్ 1962 నాటి భారత సరిహద్దుల దురాక్రమణకు చైనాను ఖండిస్తూ ఇంతకు ముందు మాట్లాడారు.

చైనా ప్రతినిధి శ్రీ లియాంగ్, భారత ప్రతినిధిని గూడా విమర్శిస్తూ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సంఘటితం కావటాన్ని గురించి మాత్రమే ఈ సదస్సు చర్చించాలనీ చైనా భారత సరిహద్దు వివాదాన్ని ఇక్కడ ప్రస్తావించటం నిరాకరమనీ తెలిపారు.

చైనా ధ్వంసం చేయబడ్డదనీ, అమెరికన్ సామ్రాజ్యవాదుల వత్తాసుతో భారత దేశం చేసిన దాడికి చైనా గురి అయిందనీ ఆయన చెప్పాడు.

తరువాత ఆయన రష్యన్లమీద విరుచుకుపడ్డారు.

హార్వే
ట్విన్ టన్నెల్
డ్రిల్లు లాంగ్‌క్లాత్

మధుర మిల్స్
కంపెనీ లిమిటెడ్ ఉత్పత్తి
నాణ్యమైన నూలుకు మారుపేరు..

మధురకు చేరిన హార్వేన్

AD.MRC:16 7G

శుక్ర, వారం



వృద్ధిలోనికి వచ్చుచున్న వ్యవసాయదారుడవైన నీకు తెలుసు

క్రిమి జాడ్యములను గురించి...మీ బద్ద విరోధులు అయిన అవి మీ పంటలను ధ్వంసము చేసి...మీ పంటకుప్పలను పాడుచేసి...మీపశువులను పీడించి... మిమ్మలిని దాదాపు నాశనము చేయును....



కాని
మీకు తెలుసా?
అత్యంత • లాభదాయకముగా • ఖర్చు తక్కువతో
మరియు • సురక్షితముగా వాటిని నిర్మూలించు పద్ధతి

మెలాథియాన్
క్రిమి సంహారిణి

అది ఏమిటి? మెలాథియాన్ ఇంతవరకు కనుక్కొనబడిన శక్తివంతమైన క్రిమి సంహారిణులలో ఒకటి—అది పలువిధముల ఉపయోగకరమైనది, సులభముగా వాడవచ్చును, మరియు అతి ముఖ్యముగా—అది మీకు, మీ పశువులకు సురక్షితమైనది.

అది ఎందువలన లాభదాయకము మరియు ఖర్చుతక్కువ? మెలాథియాన్‌తో మీ యావత్తు పొలమును కాపాడుకొనుటకు ఒక క్రిమి సంహారిణి మాత్రమే చాలును! ఎందువలననగా మెలాథియాన్ 80కి మించిన పంటలను పీడించు 100 రకముల క్రిమి జాడ్యములకు ప్రాణాంతకునివలె పనిచేయును. మెలాథియాన్‌ను మీ పండ్లను, కాయగూరలను, వరి, బార్లీ, ఓట్లు, గోధుమ మొదలైన మీ పంటలను మరియు మీ పశువులను రక్షించుకొనుటకు అమోఘముగా వాడవచ్చును. ఈ విధంగా మెలాథియాన్ అనేక రకముల క్రిమి సంహారిణులకు వ్యయపరచుట నుండి మిమ్ము కాపాడును మరియు పాయకరమైనది. ఎంతో సురక్షితముగా పంటలను పాడుచేయు సన్న భయము లేకుండా కూడా వాడ వచ్చును.

అది ఏమిటి? బాగుంది. చాలా క్రిమి సంహారిణులు పశువుల శరీరాలలోనికి పోయి వాటి ఉత్పత్తులైన మాంసము, గ్రుడ్లు మరియు పాలను పాడుచేయును. మెలాథియాన్ వల్ల అటువంటి అపాయముండదు. మీ పంటలు మరియు కాయగూరలైనా మెలాథియాన్ వల్ల పాడవవు. దానిని జల్లిన వెంటనే మీరు వాటిని కోసుకోవచ్చును.

లేక తినవచ్చునుఒక్కొక్కప్పుడు ఆ రోజునే!
మెలాథియాన్ ఒక ప్రత్యేక రకమైన క్రిమి సంహారిణి వలె తనపడుతుంది!
అది నిజము. మీ పొలమునకు ఆత్యధికమైన రక్షణ, ప్రమాదము లేకుండా, స్వల్ప వ్యయముతో, మీరు కావాలనుకుంటే మీరు మెలాథియాన్‌ను వాడిన మంచిది. మీరు దాని మీద ఖర్చుపెట్టిన దానికంటే, అది మీకు రెట్టింపు ఫలితము నిచ్చును!
మెలాథియాన్ జాడ్యములకు ప్రాణాంతకమైనది కాని మనిషికి, జంతువుకు సురక్షితమైనది!
ఇతర వివరములకు మీ సయానమిడ్ ప్రతినిధిని కలుసుకోండి.



మీ ఉత్పత్తులకు నిశ్చయముగా సంపూర్ణ రక్షణనొసగును.
సురక్షితము అంటే మెలాథియాన్‌ని తిన్నగా వాడవచ్చునా? అది నిజము! మరియు మీరు దానిని ఉపయోగించేటప్పుడు మీ రక్షణకు వేరే బట్టలను ధరించ నవసరము లేదు. మెలాథియాన్ క్రిమి జాడ్యములకు ప్రాణాంతకమైనది, కాని జంతువులకు మనుష్యులకు విర

CYANAMID సయానమిడ్ ఇండియా లిమిటెడ్.
ఎగ్రికల్చరల్ డివిజన్ • 16 క్వీన్స్ రోడ్, బొంబాయి-1.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras